జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 23 విశాఖపట్నం | శుక్రవారం 15 సెప్టెంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00







నాడు - నేడు పూర్తిచేసుకున్న స్కూళ్లకు డిసెంబర్ నాటికి..

# ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలు

## విద్యాశాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ సమీక్ష





ప్రజాపాలన, స్పెషల్ కరస్పాండెంట్ : సీఎం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ సత్ఫలితాలను ఇచ్చిందని అధికారులు తెలిపారు. ప్రాథమిక విద్యలో నూటికి నూరుశాతం పిల్లలు బడిలోనే ఉన్నట్టుగా అధికారులు వెల్లడించారు. తాజా డ్రైవ్‌లో భాగంగా ప్రతి పిల్లవాడూ బడిలో ఉండేలా చూసుకున్నామని అధికారులు తెలిపారు. సీనియర్ సెకండరీ విభాగంలో 96.94 శాతం మంది బడిలో ఉన్నారని, హయ్యర్ సెకండరీ విభాగంలో 74.9శాతం బడిలో ఉన్నారని అధికారులు తెలిపారు.అమ్మ ఒడి, 10, 12 తరగతులు ఫెయిల్ అయిన వారికి రీ అడ్మిషన్, స్కిల్ సెంటర్లలో చేర్పించి వారికి ఓపెన్ స్కూల్ అడ్మిషన్, వాలంటీర్లు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేసిన ప్రచారం వల్ల సత్ఫలితాలు వచ్చాయని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తంగా 83,52,738 మంది 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ చదువుకున్న విద్యార్థులు ఉన్నట్టుగా తేలిందని వెల్లడి చేసారు.ఈ ఏడాది రెండో విడత ట్యాబులు ఇచ్చేందుకు సిద్ధం కావాలని సీఎం ఆదేశించారు .గ్రామ, వార్డు సచివాలయాల్లో డిజిటిల్‌అసిస్టెంట్లతో డివైజ్ వినియోగంపై బడిపిల్లలకు క్లాసులు ఇప్పించాలన్న సీఎం.తొలివిడతగా నిర్దేశించుకున్న మేరకు ఇప్పటికి 4,804 స్కూళ్లలో 30,213 ఐఎఫ్‌పీలు బిగించామని అధికారులు వెల్లడించారు. 6,515 పాఠశాలల్లో స్మార్ట్ టీవీల బిగింపు కూడా పూర్తయ్యిందని అధికారులు తెలిపారు.ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీల వినియోగింపై టీచర్లకు శిక్షణ ఇచ్చామని అధికారులు తెలిపారు. మొదటి ఫేజ్‌లో నాడు - నేడు పూర్తిచేసుకున్న స్కూళ్లకు డిసెంబర్ నాటికి ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలు ఏర్పాటు కావాలని సీఎం ఆదేశించారు.

(మిగతా 2లో..)

## 'మన అమ్మాయి చనిపోతే.. అతనికి నవ్వులాటగా ఉందా..?'..

### యూఎస్ పోలీస్ అధికారిపై జగన్ సీరియస్



అమరావతి: జాహ్నవి కందుల.. మన ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన అమ్మాయి. ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లింది. సియాటెల్‌లోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీలో చేస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై మరణించింది. 911 పోలీస్ వాహనం అతి వేగంతో వచ్చి ఢీకొనడంతో.. 100 అడుగులు ఎగిరిపడ్డ జాహ్నవి స్పాట్‌లో మృతి చెందింది. ఆ సమయంలో 911 పోలీస్ వాహనాన్ని అతివేగంతో కెవిన్ దేవ్ అధికారి అతి వేగంతో నడిపారు. ఈ ఏడాది జనవరిలో జరిగిందీ ఘటన. ఆమె లేదన్న బాధను ఇంకా కుటుంబ సభ్యులు జీర్ణించుకోనేలేదు. ఈ లోపే.. అక్కడి పోలీసు ప్రవర్తన గురించి తెలియడంతో వారు మరింత తల్లిడిల్లిపోతున్నారు. జాహ్నవి మృతి పట్ల అక్కడి పోలీస్ అధికారి చులకన భావంతో మాట్లాడిన వీడియో ప్రజంట్ తెగ వైరల్ అవుతుంది. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. జాహ్నవి డెత్ గురించి తెలిసి దర్యాప్తు చేయడానికి.. అక్కడికి వెళ్లిన పోలీసు అధికారి డానియెల్ అదరర్.. పై అధికారికి కేసు వివరాలు చెబుతూ వెకిలిగా ప్రవర్తించారు. పకపక నవ్వుతూ.. 'ఆమె చనిపోయింది. నార్మల్ పర్సనే. ఆమెకు 26 ఏళ్లు ఉంటాయేమో ఓ పదకొండు వేల డాలర్లకు చెక్కు ఇస్తే సరిపోతుంది. విలువ తక్కువే..' అని నవ్వుతూ వెకిలిగా మాట్లాడాడు. ఈ సంభాషణ అంతా అతడి బాడీ కెమెరాలో రికార్డయ్యింది. సోమవారం సియాటెల్ పోలీసులు.. ఈ క్లిప్‌ను బయటకు రిలీజ్ చేశారు. దీనిపై సియాటెల్ కమ్యూనిటీ పోలీస్ కమిషన్ సీరియస్‌గా స్పందించింది. ఇలాంటి ప్రవర్తనను సహించేదే లేదని స్పష్టం చేసింది. ప్రజంట్ ఘటనపై విచారణ చేస్తున్నామని తెలిపింది.

(మిగతా 2లో..)



## 'ఒకేదేశం-ఒకేసారి ఎన్నికలు' భారత్ ఐక్యతపై దాడి : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : 'ఒకే దేశం-ఒకేసారి ఎన్నికలు.. భారత్ ఐక్యత, అన్ని రాష్ట్రాలపై దాడిగా'' కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదివారం పేర్కొన్నారు. భారత్ అంటే రాష్ట్రాల సమైఖ్యత అని, ఒకే దేశం, ఒకే ఎన్నికలు ఆలోచన దానిపై దాడి చేయడమేనని రాహుల్ ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు.'జమిలి ఎన్నికలపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం నామమాత్రపు ప్రక్రియే. దీన్ని ఏర్పాటు చేసిన సమయంపైనా అనుమానాలున్నాయి.

## టీడీపీతో కలిసే వెళ్తాం..: జనసేనాని




రాజమహేంద్రవరం, : వైకాపా వాళ్ళు జంతువులు. కాబట్టి సింగిల్‌గానే వస్తారు.. మేం మనుష్యులం.. కలిసే వెళ్తాం.. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పొత్తుగా ముందుకెళ్తాయి. బీజేపీని కూడా కలవమని ఆహ్వానిస్తాం.. వస్తుందని ఆశిస్తున్నామంటూ జనసేనాని పవన్‌కల్యాణ్ మీడియాకు వెల్లడించారు. గురువారం ఆయన చంద్రబాబును కలుసుకునేందుకు ప్రత్యేకంగా రాజమండ్రికొచ్చారు. విమానంలో మధురపూడికొచ్చిన ఆయన రాజమండ్రి కేంద్ర కారాగానికెళ్ళి చంద్రబాబుతో ములాఖత్ అయ్యారు.అంతకుముందే చంద్రబాబును కలిసేందుకు లోకేష్, బాలకృష్ణ లోనికెళ్ళారు. వారిద్దరితో కలిసే పవన్‌కల్యాణ్ చంద్రబాబుతో సుమారు 40నిమిషాలు చర్చలు జరిపారు. అనంతరం కారాగారం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పొత్తు గురించి ఆయన స్పష్టతిచ్చారు. రాష్ట్రంలో వైకాపా అరాచకాల్ని, దోపిడీల్ని అడ్డుకునేందుకు టీడీపీ, జనసేనలు విడివిడిగా పోటీ చేయడం సరికాదన్నారు. అలాగే చేస్తే ఈ అరాచకం దశాబ్ధాల పాటు కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో సామాన్యుడి బ్రతుకు మరింత దుర్భరమౌతుందన్నారు. శాంతిభద్రలు క్షీణిస్తాయన్నారు. జగన్ దుష్టపాలనను సమిష్టిగా ఎదుర్కొంటామన్నారు.

**బాబుకు సంఘీభావం :**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తెలుగుదేశం పార్టీకి పవన్‌కల్యాణ్ సంఘీభావం ప్రకటించారు. ఆయనపై అక్రమంగా కేసులెట్టి అన్యాయంగా రిమాండ్‌కు పంపారన్నారు. ఈ దుర్మార్గాన్ని ఖండిస్తున్నట్లు పవన్ ప్రకటించారు. ఓ బ్యాంక్‌లో క్రింది స్థాయి వ్యక్తి చేసిన తప్పుకు బ్యాంక్ చైర్మన్‌ను అరెస్ట్ చేస్తారా అని పవన్ ప్రశ్నించారు. ఇలా అరెస్టులు చేసుకుంటూ పోతే ఏ రాష్ట్రంలోనే ఏ ముఖ్యమంత్రి పైళ్ళపై సంతకాలు చేయరన్నారు. తప్పులు జరిగితే సంబంధిత వ్యక్తుల్ని విచారించాలన్నారు.

## ఆదిత్య ఎల్-1 : మొదటి భూకక్ష్య పెంపు ప్రక్రియ విజయవంతం : ఇస్రో




బెంగళూరు : సూర్యుని చుట్టూ వాతావరణ పరిస్థితులపై అధ్యయనం కోసం ప్రయోగించిన ఉపగ్రహం ఆదిత్య ఎల్-1 భూ కక్ష్య పెంపు విన్యాసం విజయవంతమైనట్లు ఆదివారం ఇస్రో ప్రకటించింది. దేశ మొట్ట మొదటి సౌర పరిశీలన ఉపగ్రహం ఆదిత్య ఎల్ -1ను నిర్దేశిత భూకక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. బెంగళూరులోని 'ఇస్రో టెలీమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్ (ఐఎస్‌టిఆర్‌ఎసి) నుండి ఈ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపింది. 'ఆదిత్య-ఎల్1' ఇప్పుడు 245ఐ 22,459 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలోకి ప్రవేశించింది. ''మిషన్ అంతా సజావుగా సాగుతోంది.మొదటి భూకక్ష్య పెంపును బెంగళూరులోని ఐఎస్‌టిఆర్‌ఎసి నుండి విజయవంతంగా నిర్వహించబడింది. రెండో భూకక్ష్య పెంపు విన్యాసాన్ని సెప్టెంబరు 5న తెల్లవారుజామున 3 గంటలకు షెడ్యూల్ చేయబడింది'' అని ఇస్రో ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేసింది.'ఆదిత్య-ఎల్1' ఉపగ్రహం 16 రోజుల పాటు భూ కక్ష్యల్లోనే తిరుగుతుందని, అనంతరం భూమికి 15 లక్షల కి.మీ. దూరంలో ఉన్న నిర్దేశిత ఎల్1 బిందువు దిశగా సుదీర్ఘ ప్రయాణాన్ని ప్రారంభిస్తుందని ఇస్రో తెలిపింది.






# వంశధారకు వరద ముప్పు..

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



శ్రీకాకుళం, సెప్టెంబర్ 14 :- జిల్లాలో వంశధార నది పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు గ్రామ ప్రజలను అప్రమత్తం చేయాలని. అస్తి, ప్రాణనష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వరద ముంపు ప్రాంతాలపై అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. వంశధార నదికి 72 వేల క్యూసెక్కుల నీరు చేరిందని, మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారని అన్నారు. ఇది రాత్రికి మరింత పెరిగే అవకాశం ఉందని కావున లోతట్టు గ్రామ ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కొత్తూరు, భామిని, హిరమండలం, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి, పోలాకి, ఆమదాలవలస, జలుమూరు, నరసన్నపేట మండల తహసీల్దార్లు వారి పరిధిలోని ముంపు ప్రాంతాల ప్రజలను చాటింపు ద్వారా అప్రమత్తం చేయాలన్నారు. వరదలు సంభవిస్తే అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వరద ముంపు ప్రాంత నివారణ చర్యలకై కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 08942-240557 నెంబరు ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు.

# సుస్థిర పాలన బీసీ ముఖ్యమంత్రి తోనే సాధ్యం: నమ్మి అప్పారావు యాదవ్

విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం లో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు చూస్తూ ఉ ంటే ఈ రాష్ట్రంలో పాలక పక్షం గాని ప్రతిపక్షాలు గాని అబద్దాలను వండి వారుస్తున్నారు. ప్రస్తుత పాలకులు,ఇతర రాజకీయ పార్టీల వారు ప్రజలకు సుస్థిర పాలన అందించాలన్న విషయం మాట్లాడ టం మానేసి వారి సొంత ప్రయోజనాల కోసం రాజ్యాధికారాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యల ప్రస్తావన లేదని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడును సిఐడి విభాగం తప్పు పట్టి స్కిల్




స్కాం ను బయటపెట్టి అరెస్టు చేసినందుకు ప్రతిపక్షాల వారు గగ్గ లు పెడుతున్నారు. ఈ విషయంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటున్న చట్టాలను గౌరవిస్తుంది అన్నారు.స్వాతంత్రం వచ్చిన 76 సంవత్సరాలలో అల్పసంఖ్యాకులైన అగ్రవర్ణ కులాల వారే ఈ రాష్టానికి ముఖ్యమంత్రు లుగా ఉండి ఎక్కువ కాలం పరిపాలన చేశారు. కానీ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించలేదు.ఆ కారణంగా బహుజనులు అయిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కులాలు అధోగతిలో ఉన్నాయి .ఈ నాటికి కూడా వారికి తినటానికి తిండి ,ఉ ండటానికి ఇల్లు ,కట్టుకోవడానికి బట్టలు,విద్య వైద్య సదుపాయాలు సంక్రమంగా కల్పించలేదు. ఈనాటికి నిరుద్యోగ సమస్య ప్రబలంగా ఉంది. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి త్వరలో ఒక సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయనున్నది .ఈ పార్టీకి బహుజనులు వెన్నుముకగా ఉ న్నారు. అందువలన సంఖ్యాపరంగా అత్యధికముగా ఉన్న బీసీ లలో సమర్థుడైన బీసీ నాయకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటా నికి సన్నాహాలు చేయుచున్నామన్నా రు. రాబోయే ఎన్నికలలో అవకాశం ఇచ్చి బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని తద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సమసమాజాన్ని సమానత్వ భావనను అనుభవించాలని ప్రజలందరికీ పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ తెలియజేశారు .ఈ సందర్భంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దాక్షారపు సూరిబాబు మాట్లాడుతూ సి ఐ డి విభాగం వారు స్కిల్ స్కాం విషయంలో చంద్రబాబు నాయుడు పాత్ర ఉందని ఆయనను అదుపులోకి తీసుకోవడం అనే విషయంలో ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితిగా మేము పూర్తిగా స్వాగతిస్తున్నామని , చట్టం ఎవరికీ చుట్టం కాదని చట్టం తన పని అది చేస్తుంది అని అన్నారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి గుంటూరు జిల్లా అధ్యక్షుడు బాలు మాట్లాడుతూ స్కిల్ స్కాం విషయంలో ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడును సిఐడి వారు అరెస్టు చేయడానికి స్వాగతిస్తున్నామని అలానే పాలక పక్ష నాయకులు విషయంలో కూడా వత్తిడికి లొంగక న్యాయ వ్యవస్థ గౌరవం పెంచుకోవాలి అని అన్నారు.ఈ పత్రికా విలేఖరుల సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దాక్షారపు సూరిబాబు రిక్క గురుమూర్తి ఉప్పు తల శివయ్య రేమెల్ల రమేష్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు బాలు ధనకోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**సభ్యులుగా చేరాలనే వారు ఈ లింకు ద్వారా జాయిన్ కావచ్చు.**

https://membership.spendback.in/

# అవినీతిని కనిపెట్టింది చంద్రబాబు నాయుడు..: డిప్యూటీ సీఎం నారాయణస్వామి

కార్వేటినగరం(ప్రజా పాలన):గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి ప్రజలు ఘన స్వాగతం పలికారు పువ్వులు చల్లి స్వాగతం పలకడం కోసం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థులను గంటల కొద్దీ నిలబెట్టిన సంఘటన కార్వేటి నగరం మండలం ముక్కర వారి పల్లి పంచాయతీ గంగమాంబాపురం, కత్తిరి పల్లి గ్రామంలో రెండు పంచాయతీలలో చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రతి పంచాయతీలోని గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదో ప్రత్యక్షంగా వెళ్లి అడిగి తెలుసుకోనీ సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ప్రతి నియోజకవర్గంలోని మంత్రులకు, ఎమ్మెల్యేలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇస్తున్నప్పటికీ దీనికి భిన్నంగా మండల నాయకులు గ్రూపులుగా విడిపోయి గడపగడపకు వెళ్లి తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని ఒకేరోజు రెండు పంచాయతీలు నిర్వహిస్తున్న తంతు జీడీ నెల్లూరు



నియోజకవర్గంలో జరుగుతున్నది. డిప్యూటీ సీఎం కు స్వాగతం పలకడానికి గంగ మాంబ పురం వద్ద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను దాదాపు 30 నిమిషాలు, అదేవిధంగా కత్తెరపల్లిలో స్వాగతం పలకడం కోసం సుమారు గంట సమయం ఎండలోనే చెప్పులు కూడా లేకుండా ముందుగానే విద్యార్థులను నిలబెట్టారు. డిప్యూటీ సీఎం రాక ఆలస్యం అవ్వడంతో ఎండ వేడిమిని తట్టుకోలేక దుకాణాల వద్దకి విద్యార్థులు పరుగులు తీశారు. తదుపరి కత్తిరిపల్లెలో తాత్కాలిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ చంద్రబాబు జీవితం మొత్తం జైలుకే పరిమితం అవుతుందని, అతని పాలనంత అవినీతి అక్రమాలతో కూరుకు పోయిందని, చంద్రబాబు కనిపెట్టింది ప్రభుత్వ నిధులు ఎలా స్వాహా చేయాలో తప్పా అభివృద్ధి చేయడం అతనికి చేతకాదని చంద్రబాబుపై డిప్యూటీ సీఎం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మండల నాయకులు బాలాజీ నాయుడు వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, మండల నాయకులు ధనంజయ వర్మ చందు రాజు శేఖర్ రాజు ఎంపీడీవో మోహన మురళి రెవెన్యూ అధికారులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విద్యాశాఖ విద్యుత్ శాఖ ఐసిడిఎస్ అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్‌లో
# రూ. 6,350 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు దేశానికి అంకితం

ఛత్తీస్‌గఢ్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్‌లో సుమారు రూ.6,350 కోట్ల విలువైన పలు రైలు ప్రాజెక్టులను ఈరోజు జాతికి అంకితం చేశారు . ఛత్తీస్‌గఢ్‌లోని 9 జిల్లాల్లో 50 పడకల 'క్రిటికల్ కేర్ బ్లాక్‌ల'కు ఆయన శంకుస్థాపన చేశారు మరియు వ్యాధిగ్రస్తులైన 1 లక్ష మందికి సికిల్ సెల్ కౌన్సెలింగ్ కార్డులను పంపిణీ చేశారు. రైల్వే ప్రాజెక్టులలో ఛత్తీస్‌గఢ్ తూర్పు రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-1, చంపా నుండి జమ్గా మధ్య 3వ రైలు మార్గం, పెండ్రా రోడ్ నుండి అనుప్పూర్ మధ్య 3వ రైలు మార్గం మరియు తలైపల్లి కోల్ మైన్‌ను ఎన్‌టిపిసి లారా సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌కి కలిపే ఎమ్ జీ ఆర్ (మెర్రీ-గో-రౌండ్) వ్యవస్థ ఉన్నాయి.సభలో ప్రసంగించిన ప్రధాన మంత్రి, రాష్ట్రంలో రూ.6,400 కోట్ల కంటే అధిక విలువైన రైల్వే ప్రాజెక్టులను ఆవిష్కరిస్తున్నందున ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి పథకంలో గణనీయమైన ముందడుగు వేస్తోందని వ్యాఖ్యానించారు. ఇంధన ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించేందుకు మరియు రాష్ట్ర ఆరోగ్య సంరక్షణ రంగాన్ని మెరుగుపరచడానికి ఈ రోజు వివిధ కొత్త ప్రాజెక్టులు ప్రారంభించబడుతున్నాయని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ కౌన్సెలింగ్ కార్డుల పంపిణీని గురించి ఆయన ప్రస్తావించారు.ఆధునిక అభివృద్ధి వేగాన్ని మరియు సాంఘిక సంక్షేమం యొక్క భారతీయ నమూనాను ప్రపంచం మొత్తం చూడటమే కాకుండా ప్రశంసలు కురిపిస్తోందని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలో జరిగిన జి20 సదస్సు సందర్భంగా ప్రపంచ నాయకులకు ఆతిథ్యం ఇచ్చిన విషయాన్ని ప్రధాని ఈ సందర్భముగా గుర్తు చేసుకున్నారు మరియు భారతదేశం యొక్క






అభివృద్ధి మరియు సాంఘిక సంక్షేమం యొక్క నమూనా పట్ల వారు ఎంతగానో ఆకర్షితులైనారాని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించినందుకు దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు ప్రతి ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తుందని ప్రధాన మంత్రి ప్రశంసించారు. "ఛత్తీస్‌గఢ్ మరియు రాయ్‌గఢ్‌లోని ఈ ప్రాంతం కూడా దీనికి సాక్ష్యంగా ఉంది", ఈ సంధర్భంగా పౌరులను అభినందిస్తూ ప్రధాన మంత్రి అన్నారు."ఛత్తీస్‌గఢ్ దేశ అభివృద్ధికి శక్తి కేంద్రంగా ఉంది", ఈ శక్తి కేంద్రాలు పూర్తి శక్తితో పని చేస్తేనే దేశం ముందుకు సాగుతుందని ప్రధాని పేర్కొన్నారు. గత 9 సంవత్సరాలలో, ఛత్తీస్‌గఢ్ బహుముఖ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందని, ఆ దృక్పథం మరియు ఆ విధానాల ఫలితాలను ఈ రోజు ఇక్కడ చూడగలమని ప్రధాన మంత్రి అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రతి రంగంలోనూ భారీ పథకాలు అమలు చేస్తోందని, కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తున్నామన్నారు. విశాఖపట్నం నుండి రాయ్‌పూర్ ఎకనామిక్ కారిడార్ మరియు రాయ్‌పూర్ నుండి ధన్‌బాద్ ఎకనామిక్ కారిడార్ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడానికి జూలైలో రాయ్‌పూర్‌లో పర్యటించిన విషయాన్ని ప్రధాని ఈ సందర్భముగా గుర్తు చేసుకున్నారు . రాష్ట్రానికి అందించిన వివిధ ముఖ్యమైన జాతీయ రహదారులను కూడా ఆయన ప్రస్తావించారు. "ఈరోజు, ఛత్తీస్‌గఢ్ రైల్వే నెట్‌వర్క్ అభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయం వ్రాయబడుతోంది", మెరుగైన రైలు నెట్‌వర్క్‌ద్వారా జార్సుగూడలో రద్దీ నీయంత్రించబడుతుంది అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు . బిలాస్‌పూర్ - ముంబై రైలు మార్గంలోని బిలాస్‌పూర్ విభాగం . అదేవిధంగా ప్రారంభమవుతున్న ఇతర రైల్వే లైన్లు, నిర్మిస్తున్న రైల్ కారిడార్లు ఛత్తీస్‌గఢ్ పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. ఈ మార్గాలు పూర్తయితే ఛత్తీస్‌గఢ్ ప్రజలకు సౌకర్యాలు కల్పించడమే కాకుండా ఈ ప్రాంతంలో కొత్త ఉపాధి మరియు ఆదాయ అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆయన అన్నారు.బొగ్గు క్షేత్రాల నుండి విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు రవాణా ఖర్చు మరియు సమయం తగ్గుతుందని ప్రధాన మంత్రి తెలియజేశారు. తక్కువ ఖర్చుతో గరిష్ట విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు, పిట్ హెడ్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను కూడా ప్రభుత్వం నిర్మిస్తోందని ప్రధాన మంత్రి తెలియజేశారు. తాళ్లాయిపల్లి మైన్‌ను అనుసంధానం చేసేందుకు 65 కి.మీ మేర మెర్రీ-గో-రౌండ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని కూడా ఆయన ప్రస్తావించారు మరియు దేశంలో ఇటువంటి ప్రాజెక్టుల సంఖ్య పెరుగుతుందని, రాబోయే కాలంలో ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనం పొందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీమతి రేణుకా సింగ్ సరుత, ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ టిఎస్ సింగ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.నేపథ్య ప్రధానమంత్రి మాట్లాడుతూ రాయ్‌గఢ్‌లో జరిగిన ప్రజా కార్యక్రమంలో సుమారు రూ. 6,350 కోట్ల విలువైన రైలు రంగ ప్రాజెక్టులను దేశానికి అంకితం చేయడంతో దేశవ్యాప్తంగా కనెక్టివిటీని మెరుగుపరచడంపై ఊతం లభిస్తుంది అని అన్నారు. ప్రాజెక్టులలో ఛత్తీస్‌గఢ్ ఈస్ట్ రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-1, చంపా నుండి జమ్గా మధ్య 3వ రైలు మార్గం, పెండ్రా రోడ్ నుండి అనుప్పూర్ మధ్య 3వ రైలు మార్గం మరియు తలైపల్లి కోల్ మైన్‌ను ఎన్‌టిపిసి లారా సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ (%యూయూ%) కలిపే ఎమ్ జీ ఆర్ (మెర్రీ-గో-రౌండ్) వ్యవస్థ ఉన్నాయి. ) రైలు ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో ప్రయాణీకుల రాకపోకలతో పాటు సరుకు రవాణాను సులభతరం చేయడం ద్వారా సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందిస్తాయి. ఛత్తీస్‌గఢ్ ఈస్ట్ రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-1 ప్రతిష్టాత్మకమైన ప్రధాన మంత్రి గతిశక్తి - నేషనల్ మాస్టర్ ప్లాన్ కింద బహుళ-మోడల్ కనెక్టివిటీ కోసం అభివృద్ధి చేయబడుతోంది మరియు ఖర్సియా నుండి ధరమ్‌జయగఢ్ వరకు 124.8 కి.మీ రైలు మార్గాన్ని కలిగి ఉంది, ఇందులో గారే-పెల్మా వరకు స్పర్ లైన్ మరియు ఛల్‌ను కలుపుతూ 3 ఫీడర్ లైన్లు ఉన్నాయి, బరౌద్, దుర్గాపూర్ మరియు ఇతర బొగ్గు గనులు. దాదాపు రూ.కోటి వ్యయంతో నిర్మించిన రైలు మార్గం 3,055 కోట్లతో విద్యుదీకరించబడిన బ్రాడ్ గేజ్ లెవల్ క్రాసింగ్‌లు మరియు ప్రయాణీకుల సౌకర్యాలతో కూడిన ఉచిత పార్ట్ డబుల్ లైన్ ఉన్నాయి. ఇది ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌ఘర్‌లో ఉన్న మాండ్-రాయ్‌గఢ్ బొగ్గు క్షేత్రాల నుండి బొగ్గు రవాణా కోసం రైలు కనెక్టివిటీని అందిస్తుంది. పెండ్రా రోడ్డు నుండి అనుప్పూర్ మధ్య మూడవ రైలు మార్గం 50 కి.మీ పొడవు మరియు దాదాపు రూ. 516 కోట్లతో నిర్మించబడింది. చంపా మరియు జమ్గా రైలు సెక్షన్ మధ్య 98 కిలోమీటర్ల పొడవైన మూడవ లైన్ సుమారు 796 కోట్ల వ్యయంతో నిర్మించబడింది. కొత్త రైలు మార్గాలు ఈ ప్రాంతంలో కనెక్టివిటీని మెరుగుపరుస్తాయి మరియు పర్యాటకం మరియు ఉపాధి అవకాశాలు రెండింటినీ పెంచుతాయి. 65-కిమీ పొడవు గల విద్యుద్దీకరించబడిన ఎమ్ జీ ఆర్ (మెర్రీ-గో-రౌండ్) వ్యవస్థ ఎన్ టీ పీ సీ యొక్క తలైపల్లి బొగ్గు గని నుండి ఛత్తీస్‌గఢ్‌లోని 1600 %వీఔ% ఎన్ టీ పీ సీ లారా సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌కు తక్కువ-ధర, అధిక-గ్రేడ్ బొగ్గును అందిస్తుంది. ఇది ఎన్ టీ పీ సీ లారా నుండి తక్కువ-ధర మరియు నమ్మదగిన విద్యుత్ ఉత్పత్తిని పెంచుతుంది, తద్వారా దేశం యొక్క ఇంధన భద్రతను బలోపేతం చేస్తుంది. 2070 కోట్ల రూపాయల కంటే అధిక వ్యయంతో నిర్మించిన ఎమ్ జీ ఆర్ వ్యవస్థ, బొగ్గు గనుల నుండి విద్యుత్ కేంద్రాలకు బొగ్గు రవాణాను మెరుగుపరచడానికి దోహదపడే ఒక సాంకేతిక అద్భుతం.

# టిడిపి నాయకుడు వెనిగండ్ల ఆధ్వర్యంలో 2వ రోజు రిలే నిరహార దీక్షలు




గుడివాడ : టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో గురువారం అయన స్వగృహం వద్ద రిలే నిరహార దీక్షలను నిర్వహించారు ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ)తో కలసి వెనిగండ్ల రాము మాట్లాడుతూ అక్రమంగా తామ నాయకుడిపై లేని పోని కేసులు పెట్టిన జగన్‌కు ప్రజలు బుద్ధిచెబుతరన్నారు. ఈ దీక్షలో కైలే సుబ్బారావు, గడ్డం ప్రకాష్‌దాసు, బొంబాయి శ్రీను, అసిలేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# నాడు - నేడు పూర్తిచేసుకున్న స్కూళ్లకు డిసెంబర్ నాటికి.. ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి పాఠశాలలో కూడా బ్రాడ్ బ్యాండ్ లేదా 4జి ఇంటర్నెట్ కనెక్టివిటీ ఇస్తున్నామని అధికారులు వెల్లడించారు.ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఉన్నచోట రెండు రకాల సర్వీసులు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.వచ్చే డిసెంబరు కల్లా ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలు ఉన్న పాఠశాలలకు పూర్తిగా ఇంటర్నెట్ కనెక్టివిటీ అందాలని సీఎం చెప్పారు. పాఠ్య ప్రణాళికలోని పాఠ్యాంశాల కంటెంట్ వీరికి అందుబాటులో ఉంచాలని సియం ఆదేశించారు.స్మార్ట్ ఫోన్‌లో, ఫోన్ ఎస్డీ కార్డులో,యూ ట్యూబ్‌లో, ట్యాబుల్లో, ఐఎఫ్‌పీలో, అధీకృత వెబ్‌సైట్లలో ఇ-పాఠశాల డీటీహెచ్‌ల్లో ఇలా ఎందులోనైనా ఒకే పాఠ్యప్రణాళిక, ఒకే పాఠ్యాంశాలు ఉంచామని అధికారులు వెల్లడించారు. ఆగస్టులో నిర్వహించిన మొదటి అసెస్మెంట్ పరీక్షల్లో మూడో తరగతి నుంచి 9 వతరగతి వరకూ దాదాపు 91.33 శాతం మంది పిల్లలు ఇంగ్లిషు మాధ్యమంలో పరీక్షలు రాశారని అధికారుల వెల్లడించారు.టోఫెల్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధపైనా సీఎం ఆరా తీసారు.వారంలో మూడురోజులపాటు మూడు పీరియడ్ల మేర శిక్షణ ఇస్తున్నట్టు అధికారులు వెల్లడి చేసారు. ప్రభుత్వ స్కూళ్ల ప్రొఫైల్లు బయట స్కూళ్లకంటే, ప్రభుత్వ స్కూళ్లే ఉన్నతం అన్న రీతిలో మన స్కూళు తయారు కావాలని సీఎం అభిలషించారు. ఇప్పటికే ఇంగ్లిషు మీడియం, తరగతి గదుల డిజిటలీకరణ, నాడు - నేడు పనులు చేపడుతున్నామని,వీటికి తోడు ఐబీ లాంటి సిలబస్‌ను తీసుకురావడం ద్వారా ప్రభుత్వ స్కూళ్ల దశ మరో స్థాయికి చేరుకుంటుందని సీఎం పేర్కొన్నారు.ఐబీ సిలబస్‌ను ప్రభుత్వ పాఠశాలలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన మార్గదర్శక ప్రణాళిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. ఐబీ సిలబస్ విషయంలో దశలవారీగా అమలుచేసే విషయంపైనా అధ్యయనం చేయాలని సీఎం కోరారు.ప్రస్తుతం అనుసరిస్తున్న సిలబస్, ఐబీ సిలబస్‌తో అనుసంధానం, ట్రాన్సిషన్ సజావుగా, సులభంగా ఉ ండేలా మార్గదర్శక ప్రణాళికలో పొందుపరచాలని సీఎం ఆదేశించారు.మార్గదర్శక ప్రణాళిక తయారులో వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్, ఇతర అత్యాధునిక భవిష్యత్ టెక్నాలజీపై అవగాహన, శిక్షణపై సమావేశంలో చర్చించారు.

సీఎం ఆదేశాలమేరకు ఆరోతరగతి నుంచి ప్రత్యేక సబ్జెక్టుగా బోధన ఇప్పించేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెప్పారు.శిక్షణ, బోధన కార్యక్రమాలకు సమీపంలోని ఇంజినీరింగ్ కాలేజీలను అనుసంధానం చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.ఏఐపై పాఠ్యాంశాలు బోధించేందుకు యాప్ కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నామని అధికారులు తెలిపారు.

చురుగ్గా రెండో విడత నాడు %--% నేడు పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.ప్రతిమండలంలో రెండు జూనియర్ కాలేజీలు, అందులో ఒకటి బాలికలకోసం పెట్టాలన్న సీఎం ఆదేశాలమేరకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు.ఈ ప్రభుత్వం వచ్చాక బడి పిల్లలకు అందించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధపెట్టామని సీఎం అన్నారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా డబ్బు ఖర్చుచేస్తున్నామని, మెనూను మార్చి పిల్లలకు రుచికరమై, పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని,రాగిజావను కూడా ప్రవేశపెట్టామని,ఎట్టి పరిస్థితుల్లోనూ క్వాలిటీ తగ్గకూడదని,నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రతిరోజూ కూడా పిల్లలకు అందిస్తున్న ఆహారంపై పర్యవేక్షణ ఉండాలని,దీనివల్ల నాణ్యత ఎప్పటికీ నిలిచి ఉంటుందని సీఎం చెప్పారు.ఈమేరకు ఎస్‌ఓపీ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బలహీనంగా, రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలపై శ్రద్ధ పెట్టాలని,వారికి మంచి పౌష్టికాహారం, మందులు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# మన అమ్మాయి చనిపోతే.. అతనికి నవ్వులాటగా ఉందా..?'..

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ అధికారి ప్రవర్తన కలిచి వేసిందన్న సీఎం జగన్

తాజాగా ఈ అంశంపై ఏపీ సీఎం జగన్ స్పందించారు. ఆయన కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కు లేఖ రాశారు. మన అమ్మాయి చనిపోతే.. ఆమె జీవితాన్ని తక్కువ చేసి మాట్లాడటం తనకు చాలా బాధ కలిగించిందని పేర్కొన్నారు. అమెరికాలో వెంటనే సంబంధిత అధికారులతో చర్చించాలని.. జాహ్నవి మృతి వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరిగేలా చూడాలని కోరారు. ఓ నాన్ అమెరికన్, అందునా అమాయక విద్యార్థిని పట్ల ఆ ఆఫీసర్ అమానవీయ ధోరణిని అందరూ ఖండించాలని, తప్పు చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్రం తరఫున ప్రయత్నాలు ఉండాలన్నారు. ఈ చర్యలు యూస్‌లో ఉన్న ఇండియన్స్ ధైర్యం పెంపొందించేలా ఉండాలని లేఖలో పేర్కొన్నారు. ఈ అంశంలో ఎస్.జై శంకర్ వ్యక్తిగతంగా జోక్యం చేసుకోవాలని, జాహ్నవి ఫ్యామిలీకి న్యాయం జరిగేలా చూడాలని సీఎం జగన్ అభ్యర్థించారు.

## కృష్ణాజిల్లా డీ ఆర్ ఓ గా వెంకట రమణ బాధ్యతల స్వీకరణ



మచిలీపట్నం సెప్టెంబర్ 14 ప్రజాపాలన :జిల్లా రెవెన్యూ అధికారిగా వెంకటరమణ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన జిల్లా రెవెన్యూ అధికారుల బదిలీల్లో భాగంగా అనకాపల్లి జిల్లా డీ ఆర్ ఓ గా పనిచేస్తున్న వెంకటరమణ బదిలీపై జిల్లాకు వచ్చారు. ఇప్పటివరకు డీ ఆర్ ఓ గా వ్యవహరించిన వెంకటేశ్వర్లు ఏలూరుకు బదిలీ అయ్యారు. కలెక్టరేట్లోని తన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణ.. ప్రభుత్వ ప్రాధాన్యతాంశాల్లో జిల్లా పురోగతి సాధించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

## జనసేన,టిడిపి పొత్తుపై రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్న జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ



మచిలీపట్నం సెప్టెంబర్ 14 ప్రజాపాలన :జనసేన,టిడిపి పొత్తు పై మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండిరామకృష్ణ స్పందించారు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర శ్రేయస్సు దృశ్య జనసేన పార్టీ రాష్ట్ర రథసారథి పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న అందుకు కట్టుబడి పని చేస్తామని వారి నిర్ణయమే మాకు శిరోదార్యమని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ తెలిపారు. జనసేన పార్టీ ఆశయ సాధనలో రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అధ్యక్షుల వారి ఆదేశానుసారం పార్టీ నిర్ణయానికి కట్టుబడి మచిలీపట్నం జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని బండి రామకృష్ణ తెలిపారు.

## నూతన పింఛన్లతో పేదలకు కొండంత భరోసా: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పింఛన్ దారుల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. కండ్రికలో స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి గురువారం ఆయన నూతన పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ కొత్త పింఛన్లతో రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలలో కొత్త వెలుగులు వచ్చాయన్నారు. 64 డివిజన్ కు సంబంధించి 85 మందికి నూతన పింఛన్లు మంజూరు కాగా.. సెంట్రల్ వ్యాప్తంగా 1,458 మందికి మంజూరైనట్లు వెల్లడించారు. దీంతో నియోజకవర్గంలో మొత్తం పింఛన్ల సంఖ్య 27,576 కు చేరిందన్నారు. గత తెలుగుదేశం హయాంలో పింఛన్ల కోసం నిరుపేదలు జన్మభూమి కమిటీల వద్ద పైరవీలు చేయాల్సి వచ్చేదని మల్లాది విష్ణు గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త పింఛన్లు అందుకున్న అందుకున్న ఆనందం అవ్వాతాతల కళ్లల్లో స్పష్టంగా తెలుస్తోందన్నారు. అది చూసి తెలుగుదేశం నేతల ముఖాలు మాడిపోయాయని ఎద్దేవా చేశారు. అర్హతే ప్రామాణికంగా ప్రతిఒక్కరికీ పింఛన్ మంజూరు చేస్తూ.. సామాజిక పింఛన్లను రికార్డు స్థాయికి చేర్చిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యరగొర్ల శ్రీరాములు, ఇస్మాయిల్, జిల్లెల్ల శివ, పందిరి వాసు, మేడా రమేష్, మాతా మహేష్, వెంకటేశ్వరమ్మ, విమల, తాండవ కోటి, కిరణ్, కృప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని అహ్వానం



గుడివాడ : శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి ఆశీస్సులతో ఈ ఏడాది గణపతి నవరాత్రి మహోత్సవాలు విజయవంతంగా జరగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. గురువారం శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న వినాయక చవితి వేడుకల్లో పాల్గొనాల్సిందిగా దేవస్థాన కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణలు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నానికు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిన్న పెద్ద ఉత్సాహంగా పాల్గొనే పండుగల్లో ఒకటైన శ్రీ వినాయక చవితి వేడుకలను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్రా ' తిలక్ ' గాడిచర్ల హరసర్వోత్తమరావు: రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్





మచిలీపట్నం సెప్టెంబర్ 14 ప్రజాపాలన :వందేమాతరం ఉద్యమంలో చురుగ్గా పాల్గొనీ అరెస్ట్ కావడం ద్వారా గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఆంధ్రా బాలగంగాధర తిలక్ గా పేరు గడించారు అని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ శ్లాఘించారు.గ్రంథాలయ ఉద్యమ పితామహులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140 వ జయంతి ఉత్సవాలు సందర్భముగా గాడిచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ జాతీయతావాది, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, బహుభాషా కోవిదుడుగా, పాత్రికేయుడుగా,కవిగా, నాటక రచయితగా, రాజకీయవేత్తగా బహుముఖ పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి గాడిచర్ల హరిసర్వోత్తమరావు అని కొనియాడారు. మహాత్మా గాంధీ స్థిరమైన అనుచరులుగా స్వాతంత్ర ఉద్యమంలో ముందంజలో పాల్గొన్నారని అన్నారు. 1908 లో పూనాలో బాలగంగాధర్ తిలక్ అరెస్ట్ అయిన సమయంలోనే బందరులో గాడిచర్ల అరెస్ట్ట కావడంతో ఆంధ్ర తిలక్ గా పేరొందారని అన్నారు. స్వరాజ్య వారపత్రిక నిర్వహించడవే కాకుండా , ఆంధ్ర పత్రిక తొలి ఎడిటర్ గా సేవలు అందించారన్నారు. యంగ్ ఇండియా పత్రికలో ప్రచురితమైన ఒక వ్యాసంలో మహాత్మా గాంధీ హరి సర్వోత్తమరావును ధైర్యశాలిగా కీర్తించారన్నారు. స్వరాజ్య పార్టీ నుండి మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కు కర్నూల్ జిల్లా నుండి ఎన్నికయ్యారు అని పేర్కొన్నారు. గాడిచర్ల అవార్డు గ్రహీత మండలి బుద్ధ ప్రసాద్ ను గవర్నర్ అభినందించారుగాడిచర్ల అవార్డు గ్రహీత మాజీ ఉపసభాపతి, రాష్ట్ర తెలుగు భాషా సంఘం మాజీ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ మాతృ భాషలో విద్యా విధానం వుండాలి అని ఆనాడే గాడిచర్ల హరిసర్వోత్తమరావు నొక్కి చెప్పారన్నారు. 1908 లో బందరులో ఆయన శిక్షకు గురైన అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ ఆయన 140 వ జయంతి ఉత్సవాలు ఏర్పాటు చేయడం ముదావహం అన్నారు. మచిలీపట్నంలో ఆనాడు విద్యాభ్యాసం చేసిన కాసు బ్రహ్మానందరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి లు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పని చేసిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ కృష్ణా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జాతికి దారి చూపే దీప స్త%శీ%భంలా కృష్ణా విశ్వవిద్యాలయ విద్యార్థులు తయారు కావాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ఆచార్య కే.హేమ చంద్రారెడ్డి మాట్లాడుతూ 1937 లో రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి దోహదపడే శ్రీబాగ్ ఒప్పందంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు విశేషంగా కృషి చేశారన్నారు. ఆనాడు ఆంధ్ర లో అరెస్ట్ అయిన తొలి పాత్రికేయుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు అని పేర్కొన్నారు.గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు కె. చంద్రశేఖర కల్కూరా అధ్య క్షోపన్యాసం చేస్తూ బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాల ద్వారా ఉత్తేజం పొందిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు జాతీయ ఉద్యమంలోకి ప్రవేశించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎం ఏ డిగ్రీ పొందిన రెండో వ్యక్తి గాడిచర్ల అన్నారు. వ్యవసాయ రంగంలో నిరక్షరాస్యులకు ఆనాడే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు.గాడిచర్ల ఫౌండేషన్ కార్యదర్శి రావి శారద తాడిచర్ల జీవిత విశేషాలు వివరించారు.తొలుత కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞాన మణి సభాపరిచేయం చేయగా , రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం తెలుగు భాష అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలకు గాను మాజీ ఉపసభాపతి, తెలుగు భాషా సంఘం మాజీ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్ కు గవర్నర్ అబ్దుల్ నజీర్ గాడిచర్ల హరిసర్వోత్తమరావు అ ఎ ా ం ్ ు న ు బహూకరించారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, అతిథులనుఉపకులపతి ఆచార్య జి జ్ఞాన మణి, రిజిస్ట్రార్ డా. బ్రహ్మాచారి లు దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ ప్రశాంతి, కృష్ణా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా బ్రహ్మాచారి, రెక్టర్ ఆచార్య సూర్య చంద్ర రావు, జిల్లా అధికారులు, గాడిచర్ల ఫౌండేషన్ సభ్యులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ ఫోటోలకే పరిమితమా?



మచిలీపట్నం సెప్టెంబర్ 14 ప్రజాపాలన :మచిలీపట్నం గురువారం నగరంలో ఉన్న కొన్ని పాఠశాలకు, కళాశాలలకు దిశా పోలీసుల పర్యవేక్షణ తూతూ మంత్రంగా కొనసాగుతోందనీ కొంతమంది నెటిజన్లు పెదవి విరుస్తున్నారు. పాఠశాల గేటు బయట దిశ మహిళ పోలీసులు ఫోటో దిగి ఉన్నత అధికారి కు పంపడం, వెంటనే అక్కడనుండి వెళ్లిపోతున్నారు. ప్రతిరోజు దిశ పోలీసులది ఇదే తంతు .పాఠశాల గేటు బయట ఒక్క నిమిషం పర్యవేక్షణ, ఫోటో దిగితే చాలు తమ విధులు పూర్తయిపోయినట్లు దిశ పోలిసుల తీరు అర్థం కాక ప్రజలు సతమతమవుతున్నారు.పాఠశాలకు కళాశాలకు బాలికలు ,మహిళలు వెళుతున్న సమయంలో పోకిరిల బెడద లేకుండా బాలికలు మహిళలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాల కళాశాల వద్ద పర్యవేక్షణ కోసం దిశ పోలీసు కానిస్టేబుల్ లను నియమిస్తున్నారు అధికారులు. పోలీస్ కానిస్టేబుల్ లు విధులు నిర్వహిస్తుంటే బాలికలకు మహిళలకు, తల్లిదండ్రులకు, స్కూలు, కళాశాల యాజమాన్యాలకు భరోసాగా ఉంటుంది. బాలికలు మహిళలు ఉదయం పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళు సమయంలో దిశా పోలీస్ కానిస్టేబుల్ వచ్చి విధులు నిర్వర్తించడం కోసం ఫోటో దిగి వెళ్లిపోయి అనంతరం సాయంత్రం స్కూలు వదిలే సమయంలో మళ్ళీ ఫోటోలు దిగి ఉన్నతాధికారులకు విధులు నిర్వహిస్తున్నామని ఫోటోలు పంపి అధికారులకు మస్కా కొడుతున్నారా? లేక ఎక్కువ పాఠశాలలు కళాశాలు పర్యవేక్షించడం వల్ల విధులు ఫోటోలకే పరిమితం అవుతుందా? తల్లిదండ్రుల మదిలో మెదిలే ప్రశ్న.పాఠశాల, కళాశాల ఆవరణలో విధులు నిర్వహిస్తున్న దిశ పోలీసుల ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని, మహిళా కళాశాల వద్ద ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉదయం సాయంత్రం సమయంలో పాఠశాల కళాశాల ప్రాంతంలో తప్పనిసరిగా విధులు నిర్వహించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళలు, ప్రజలు కోరుకుంటున్నారు

## మాజీ ఎమ్మెల్యే రావి అధ్వర్యంలో కోనసాగుతున్న రిలే నిరహారదీక్షలు



గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో గురువారం రిలే నిరహారదీక్షలు 2వ రోజు కోనసాగుతున్నాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ టిడిపి నాయకులు రిలే నిరహారదీక్షలు చేస్తున్న వారికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, శాయన పుష్పావతి, కంచర్ల సుధాకర్, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, యార్లగడ్డ సుధారాణి,గొర్ల శ్రీలక్ష్మి, దాసు శ్యాంప్రసాద్, వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు, మజ్జాడ నాగరాజు, దేవాది నాగేశ్వరరావు, రామదేను వేణు, వంగపండు ఆదినారాయణ, కోడూరు ప్రభు, యక్కలి మణిదీప్, పిచ్చెట్టి రాజేశ్వరరావు, బాలసాని భవాని, ఆరేపల్లి పాండు, చీకటి శేషుబాబు, పొగిరి రమణ, షేక్ సర్కార్, షేక్ జానీ, షేక్ కరిముల్లా, సయ్యద్ జబీన్, షౌకత్ జానీ, ఆకునూరి శ్రీరామ్‌కనకాంబరం, సాలి నవీన్, ఉప్పుతల జమలయ్య, దాసరి జాన్, దాసరి సత్యనారాయణ, పేదాల సత్తయ్య, వేశపోగు సుందరయ్య, తమ్మిశెట్టి కనకారావు, చల్ల బాలాజీ, చల్ల శివాజీ, బత్తుల వెంకన్న, బత్తుల ఉమేష్, తురకా నాగరాజు, తమ్మిశెట్టి గోపి, బత్తుల సందీప్, మాదల సునీత, బంటు రోజా, ఆదిలక్ష్మి మల్లేశ్వరి, అనిత, అల్లాడి శ్రీనివాస్, చుక్క సత్యనారాయణ, పంచుమర్తి శ్రీను, కోక్కిలిగడ్డ శ్రీను, వేమూరి ప్రతిమ, పలిసెట్టి శ్రీను, సూరపనేని శ్రీను, నల్లూరి రామకృష్ణ, చాగంటిపాటి దేవేంద్రుడు, నిమ్మగడ్డ కృష్ణారావు, దొడ్డపనేని కిరణ్, దారపురెడ్డి మణి, దారపురెడ్డి శేషు, పులవర్తి డేవిడ్, పెన్నేరు విశ్వనాథ్, శొంఠి రామకృష్ణ, గోకవరపు సునీల్, గోరిపర్తి ప్రసాద్, రెడ్డి అప్పారావు, కొడాలి రాజా, విక్కుర్తి పోతురాజు, రెడ్డి షణ్ముఖ, దత్తి రామారావు, కుందేటి ప్రసాద్, లోయ విజయ్, కోలవెలకారు సూరిబాబు, లోయ వాసు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేణిగుంట పాత చెక్ పోస్ట్ వద్ద 2వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష...




ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రిలే నిరాహార దీక్ష..రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి మరియు రిషితా రెడ్డి ఈ దీక్ష లో పాల్గొని సంఘీభావం తెలిపిన తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్ తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి పనబాక లక్ష్మి మాజీ ఎమ్మెల్యే %ూజు%ు నాయుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ని ఖండించిన నేతలు శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో...దీక్షా శిబిరానికి భారీగా చేరుకున్న టీడీపీ శ్రేణులు... సంఘీభావ నినాదాలతో హోరెత్తిన రేణిగుంట...ఈ కార్యక్రమం లో రాష్ట్ర /పార్లమెంట్ /మండల/పట్టణ /గ్రామ /వార్డు /ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## పేదలకు భోజనం పంపిణి గొప్ప విషయం: ఆర్కె



గుడివాడ : 2టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బెజవాడ తులసీదర్ కుమారుడు బెజవాడ సంజయ్‌దీక్షిత్ 4వ పుట్టిన రోజు సందర్భంగా ఆర్కే వారియర్స్ ఆధ్వర్యంలో గురువారం పేదవారికి గుడివాడ ఎన్జీవోహెూం వద్ద భోజనం పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న సిఐ తులసీధర్ చేతుల మీదుగా భోజనం పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) మాట్లాడుతూ మాధవసేవే మానవసేవ అనే నినాదంతో పలు సేవా కార్యక్రమలు చేయడం జరిగిందన్నారు. సి.ఐ తులసీధర్ సహయంతో అయన కుమార్డు సంజయ్‌దీక్షిత్ పుట్టినరోజు వేడుకలు పేదవారి మధ్యలో చేసుకుని ఆకలితో ఉన్న ఆహారం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నూనె అయ్యప్ప, కిరణ్, చరణ్‌తేజ్, శివ, నాగసాయి, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.


బహుజన్ బజార్
www.bahujanbazaar.in



మిత్రులందరికీ జై భీం,

మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయీ చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మి భాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికీ కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజన వాదం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికి తెలుసు

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు అర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

లాభాలు

- అన్ని ప్రాంతాలు తిరుగకుండా ఇంటినుండే కొరుకున్న పుస్తకాన్ని ఇంటివద్దకు తెప్పించుకోవడం సులువవుతుంది. తద్వారా సమయం డబ్బు ఆదా అవుతుంది.
- మనవాళ్ళ బహుజన చరిత్ర తెలుసుకోవడం బహుజనాభివృద్ధికి, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలల్లో తగిన విధంగా అవగాహనకు అవకాశం ఉంటుంది.
- బహుజనులకు సంబంధించిన రచయితలు ఎవరెవరు ఎక్కడ ఉన్నారు ఏమేమి రచయినలు చేసారో సులభంగా ఒకేచోట తెలుస్తుంది.
- బహుజన రచయితలు ఆర్థికంగా బలపడటం వల్ల పరిశోధనాత్మకత అభివృద్ధి (Research and Development) సాధ్యం అవుతుంది.

ఉచితం: రూ. 1000/- తో సభ్యత్వం తీసుకున్నవారికి సంవత్సర కాలములో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ. 500/-లకు పైన కొనగోలు చేసే పుస్తకాలపై కూడా రవాణా ఖర్చులు ఉచితం.

ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి, బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె. శివ భాగ్యారావు బహుజన IRS-VRS
చైర్మన్, స్నేహ గ్రూప్స్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


## సంపాదకీయం

**శుక్రవారం 15, సెప్టెంబరు 2023**

# ఎన్నికల హామీగా మిగిలిపోతున్న 'చింతలపూడి'!

ఎన్నికల సమయం దగ్గరకు రావడంతో మళ్లీ తెరపైకి చింతలపూడి ఎత్తిపోతల పథకం వచ్చింది. మరలా అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రాంత రైతులు, ప్రజలపై మోసపూరిత హామీల వర్షం కురిపిస్తున్నాయి. 2008లో వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రూ.1701కోట్ల అంచనాతో ఫేజ్-1 పనులు ప్రారంభించారు. ఆ తర్వాత 2017లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి ఫేజ్-2 డిజైన్ రూపొందించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి (ప్రస్తుత ఏలూరు జిల్లా, తూర్పుగోదావరి జిల్లాల), ఉమ్మడి కృష్ణాజిల్లా (ప్రస్తుత ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల) పరిధిలో తొమ్మిది నియోజకవర్గాలకు సాగు, తాగునీటిని అందించేందుకు, గోదావరి జలాలను ఎత్తిపోసేందుకు చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించారు. ఈ పథకం ద్వారా మొత్తం కలిపి 4 లక్షల 80 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించేలా డిజైన్ రూపొందించారు. రూ.4909.80 కోట్లతో ఆమోదం తెలుపుతూ 2016 సెప్టెంబర్ 3న జీవో 94 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. జీవో జారీ చేసి ఏడేళ్లు పూర్తి అవుతున్నది. 2017 సెప్టెంబర్ 17న శంకుస్థాపన చేయడంతో పనులు ప్రారంభించి ఆరేళ్లు పూర్తి కావస్తున్నది.చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా మొదటి లిఫ్టుగా తాళ్లపూడి మండలంలోని తాడిపూడి గ్రామం వద్ద 14 పంపులను గోదావరి నదిపై ఏర్పాటు చేసి మూడు కిలోమీటర్ల దూరం పైపుల ద్వారా 28 మీటర్లకు నీటిని ఎత్తిపోసి కాలువకు మళ్ళిస్తారు. అక్కడ నుంచి 13.22కిలోమీటర్లు కాలువ ద్వారా నీరు గోపాలపురం మండలంలోని గుడ్డిగూడెం గ్రామం వద్దకు చేరుతుంది. గుడ్డిగూడెం వద్ద రెండవ లిఫ్ట్ ఏర్పాటు చేసి 14 పంపులతో 3.3 కిలోమీటర్ల పొడవు గల పైపులు ద్వారా 86 మీటర్లు ఎత్తుకు నీటిని తోడి చింతలపూడి ఎత్తిపోతల ప్రధాన కాలువలోకి మళ్ళిస్తారు. అక్కడనుండి కాలువ దిగువకు చింతలపూడి గ్రామం వరకు ప్రవహించాక 82.15వ కిలోమీటర్ల నుండి ఒక లింకు కెనాల్ ద్వారా నాగార్జునసాగర్ వేంపాడు మేజర్ కాలువకు కలుపబడుతుంది. ఈ లింకు పొడవు 12.85 కిలోమీటర్ల దూరం ఉంటుంది. వేంపాడు మేజర్ నుంచి 21వ బ్రాంచి కాలువ నూజివీడు బ్రాంచ్ కాలువ, జమలాపురం మేజర్, మైలవరం బ్రాంచ్ కాలువ మొదలగు వాటి ద్వారా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. మూడవ లిఫ్ట్ చింతలపూడి ప్రధాన కాలువ 30వ కిలోమీటర్ వద్ద ఉన్న రౌతు గూడెం గ్రామం దగ్గర ఆరు పంపులు ఏర్పాటు చేసి ఒక కిలోమీటర్ పొడవు పైపుల ద్వారా మూడు మీటర్లు ఎత్తుకు నీటిని తోడి జల్లేరు జలాశయంలో 20 టీఎంసీల నీరు నిల్వ చేసి ఆ నీటిని అవసరమైనప్పుడు ఈ పథకం పరిధిలో ఉన్న గ్రామాలకు సాగు మరియు తాగునీటి అవసరాలకు అందిస్తారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి 15 సంవత్సరాలకు పైగా గడిచిపోయింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల రైతాంగం, ప్రజానీకం చింతలపూడి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు, తాగునీరు కోసం ఎదురుచూస్తున్నారు. రైతులు, ప్రజల ఆశలపై ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు నీళ్లు చల్లుతున్నాయి. వారి చూపులు ఎదురుచూపులుగా మిగిలిపోతున్నాయి. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కాస్త పనులు వేగవంతంగా జరిగినా చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయలేకపోయింది.ఈ పథకం ఫేజ్-1 కాలువ చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి వద్ద ముగుస్తుంది. ఇక్కడే భూ సేకరణ సమస్య తలెత్తింది. ఈ పథకంలో కాలువలు త్రవ్వడానికి 18317 ఎకరాల భూములు సేకరణ చేయాల్సి ఉండగా ఇందులో 6683 ఎకరాలు అటవీ భూములు ఉన్నాయి. మిగిలిన ప్రాంతాల కంటే చింతలపూడి మండలంలో రైతులకు అతి తక్కువ పరిహారం రావడంతో న్యాయమైన పరిహారం ఇవ్వాలని భూ నిర్వాసిత రైతులు గత ప్రభుత్వ హయాంలో రోడ్డెక్కి పోరాడారు. అయితే గత తెలుగుదేశం ప్రభుత్వం రైతుల గోడును పట్టించుకోలేదు. చింతలపూడి మండలం రైతులకు రూ.12.50 లక్షలు మాత్రమే పరిహారంగా ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా చింతలపూడి ప్రాంతం వచ్చి చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయకపోగా వారి భూములను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చారు. ఈ భూములు అమ్ముకోవడానికి, ఈ భూములపై పంట రుణాలు ఇతర వ్యవసాయ రాయితీలు పొందడానికి వీలులేకుండా పోయింది. భూమి కోల్పోతున్న రైతులు ఆడపిల్లలకు పెళ్లిళ్లు, ఇతర సమస్యలు ఏమి వచ్చినా వారు దిక్కుతోచని స్థితిలో అల్లాడిపోతున్నారు. రైతుల భూముల మధ్యలోంచి కాలువ వెళ్లడం వలన ఒకవైపు బోరు మరోవైపు భూమి ఉండడంతో రైతులు పంటలు వేసుకోవడానికి వీలు లేకుండా పోయింది. ప్రధాన కాలువపై చాలాచోట్ల వంతెనల నిర్మాణం జరగలేదు ఫలితంగా రైతులు తమ పంటలు తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులను ఆదుకున్న తర్వాతే ప్రాజెక్టు పనులు చేపట్టాల్సి ఉంది. కంచె చేను మేసినట్లుగా చట్టవిరుద్ధంగా ప్రభుత్వాలే వ్యవహరిస్తున్నాయి. మరలా ఎన్నికలు సమీపించడంతో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చింతలపూడి ఎత్తిపోతల పథకం ఎజెండాగా మారింది. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల పరిధిలో 4 లక్షల 80 వేల ఎకరాలకు సాగునీరు, తొమ్మిది నియోజకవర్గాలలో 33 మండలాల్లో 410 గ్రామాల్లో 21 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందించే ఈ ప్రాజెక్టును తక్షణం పూర్తి చేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి. తగినన్ని నిధులు కేటాయించి చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలి.

# గాంధీని 'వాడుకోవడం' కాదా ఇది?




'చెప్పిందే చేయాలి-చేసిందే చెప్పాలి'- గాంధీ సిద్ధాంతంగా ప్రజల ముందుకు వచ్చింది. మనిషి నిజాయితీకి, పారదర్శకతకు ఇది ఓ మంచి కొలమానం. ఆధునిక రాజకీయాల్లో గాంధీకి ఆ విశిష్ట స్థానం లభించింది గనకనే అంతర్జాతీయంగానూ, జాతీయంగానూ అటు నేతలకు, ఇటు సాధారణ ప్రజలకు ఆయన పూజనీయుడైనాడు.

జి-20 కూటమి దేశాల శిఖరాగ్ర సమావేశాల సందర్భంగా దేశాధినేతలందరూ రాజ్‌ఘాట్‌కు వెళ్ళి ఆ విధంగా సమైక్యంగా గాంధీజీకి ఘన నివాళులర్పించారు. గాంధీ ప్రబోధించిన సంరక్షణా సూక్తులే దేశాల మధ్య సత్ సంబంధాలకు కీలకమని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఈ సందర్భంగా పేర్కొనడం గమనార్హం.

అసలు అంతకు ముందే ప్రధాని నరేంద్ర మోడీ జి-20 అధినేతలకు ట్విట్టర్ ద్వారా ఆహ్వానం పలుకుతూ మహాత్మా గాంధీ సందేశాన్ని ఉదహరించారు. 'మానవ సమానత్వం, సౌభ్రాతృత్వం లక్ష్యంగా కొత్త ప్రపంచం అడుగు ముందుకు వేయాలి.' ఇందుకు భారత్ తన వంతు సాయాన్ని తాను అందిస్తుందని మోడీ తెలిపారు. మానవాభ్యుదయమే లక్ష్యంగా అభివృద్ధి సాగాలని, దానినే మనమంతా ఇప్పుడు సమ్మిళిత అభివృద్ధిగా పేర్కొంటున్నామని కూడా మోడీ వక్కాణించారు.

అంతేగాకుండా మహాత్మాగాంధీ నిలువెత్తు చిత్తరువు రాట్నంతో కూడిన జి-20 ఇతివృత్తపు కటౌట్‌ను ఇండియా గేట్ వద్ద అందరి దృష్టి ఆకర్షించేలా భారీ ఎత్తున ఏర్పాటు చేశారు.

'ఒకే భూమి - ఒకే కుటుంబం - ఒకే భవిష్యత్' అనేది జి-20 ఇతివృత్తం (థీమ్). వినడానికి అనడానికి ఈ పలుకులు ఎంతో మాధుర్యంగానూ ఆశావహంగానూ కన్పిస్తాయి. ఊహించిన దానికన్నా ఈ సమావేశాలు చాలా ఘనంగా జరిగాయి కూడా. కాని సాధించిందేమిటి? అని ప్రశ్నించుకుంటే... 'మాటలు కోటలు దాటాయి కాని చేతలు గడప దాటలేదు' అన్నట్టయింది.

ఆఫ్రికన్ యూనియన్ (ఎ.యు)ను చేర్చుకుని జి-21 దేశాల కూటమిగా ప్రకటించడం తప్ప తక్కినదంతా ఎక్కువ భాగం యథాస్థితిగానో లేదా పక్కనపెట్టినట్టో కన్పిస్తుంది.

ప్రపంచం నలుమూలలా ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. ఆకలి-కరువు విలయతాండవం చేస్తున్నాయి. భారతదేశంతో సహా పలు దేశాల బాల్యం పౌష్టికాహార లోపంతో గరిష్టంగా ఇబ్బంది పడుతున్నది. మానవ హక్కులు మృగ్యం అవుతున్నాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి దేశాల మధ్య ఏకాభిప్రాయం ఎప్పుడూ ఉండదు. అలాగే ఇక్కడ కూడా. ఎవరి ధోరణి వారిదే. ఎవరి ప్రయోజనాలు వారివే. ఉమ్మడి ప్రయోజనాలకు కట్టుబడటం చాలా చాలా అరుదు. భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాలను సభ్యదేశాలు అంగీకరించవు, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ.ఎం.ఎఫ్) సంస్థలు పిర్రను చూసి పీటను వేసిన చందంగా అగ్రదేశాలను ఓ రకంగానూ, పేద దేశాలను మరోరకంగానూ చూస్తుంటాయి. ఆర్థిక క్రమశిక్షణను పాటించని పెద్ద దేశాలకు అదేపనిగా రుణాలివ్వడం, క్రమశిక్షణను పాటించే చిన్న దేశాలకు రుణాలు మంజూరు చేయడంలో జాప్యం పాటించడం వంటి అసమాన పద్ధతలు కొనసాగుతూనే ఉంటాయి. పెట్టుబడిదారీ వ్యవస్థలో బ్యాంకుల పరిస్థితి ఎక్కడైనా ఇది షరా మామూలే.

అయితే, ప్రతి దేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకునే హక్కును గౌరవిస్తూనే ఇతర దేశాల పట్ల సమాన గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యతను ఈ సమావేశాలు డిక్లరేషన్ రూపంలో మరోసారి గుర్తుచేశాయి. అదికూడా లేకపోతే ఈ సమావేశాలకు అర్థమే ఉండదు మరి! 37 పేజీల డిక్లరేషన్ ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని పరస్పరం గౌరవించుకోవాలని, ఉగ్రవాద నిర్మూలనకు అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చింది.

ఆహార భద్రత, ఆయుధ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, పట్టి పీడించే మహమ్మారి వ్యాధులు, మాదకద్రవ్యాల మాఫియా, డిజిటల్, ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) విస్ఫోటనం, జీవవైవిధ్యం మొదలగు ఎన్నో మౌలిక సమస్యలున్నా వాటి జోలికి ఈ సమావేశాలు అంతగా పోలేదు. ఒకవేళ పోయినా అందరికీ సమ్మతమైన విశ్వసనీయమైన కార్యాచరణ ఉండదు.

ఇన్ని పరిమితులున్నా... ఈ సమావేశాలను అత్యంత ఘనంగానూ, గర్వకారణంగాను చూపించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల లబ్ధి పొందాలని బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు భావించడం సహజమే. ఆ యత్నంలో భాగంగానే జి-20 పేర అవసరం ఉన్నా లేకున్నా దేశవ్యాప్తంగా వందలాది అనుబంధ సభలు సమావేశాలు జరిపారు. అసలు ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలే అచేతనంగా మారుతున్న తరుణంలో ఈ జి-20 సమావేశాలు మెరుగైన నిర్ణయాలు తీసుకోవచ్చని ఆశించిన వారికి ఇప్పుడు ఆశాభంగం ఏర్పడింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమస్య, పర్యావరణ సంక్షోభానికి కారణభూతమైన శిలాజ ఇంధనాల గురించి ప్రముఖంగా చర్చించకుండానే సమావేశాలు ముగిశాయి. వచ్చే ఏడు (2024) వరుస క్రమంలో భాగంగా ఈ సమావేశాలు జి-21గా బ్రెజిల్‌లో జరుగుతాయి.

ఈ మాత్రం దానికే అంతగా ఆర్భాటాలకు పోయి, వేలకోట్ల ప్రజాధనం వెచ్చించి విశ్వగురువుగా సంబరపడాలా? అనేది రాజకీయ పరిశీలకుల భావన. చిచ్చుబుడ్డిలా తుస్సుమనటం అంటే ఇదేగా!

ఈ సందర్భంగా మురికివాడల ప్రజానీకాన్ని తొలగించడం, పచ్చని పరదాల వెనుక వారిని దాపెట్టడం ఎక్కడికక్కడ రంగు రంగుల విద్యుత్ దీపకాంతులతో ఫౌంటెన్‌లను అమర్చి రాజధాని ఢిల్లీ నగరాన్ని ఇంతగా 'మేక్ ఓవర్' చేయడం అవసరమా? అనేది వారి ప్రశ్న. గోడీ భజన మీడియా అయితే ఇక సరేసరి. అడుగడుగునా భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా మోడీ ఒక్కరే ఒంటి చేత్తో ఈ సమావేశాలు నిర్వహించినట్టు ఆకాశానికి ఎత్తేస్తున్నాయి. అసలు సారం లేకుండా అలంకరణలు ఎంతున్నా ఏమి సుఖం?

కాగా, ముఖ్య విషయం రెండ్రోజులు తర్వాత బయటకు వచ్చింది. ఢిల్లీ నుండి సరాసరి వియత్నాం వెళ్ళిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ విలేకరులతో మాట్లాడుతూ కుండ బద్దలు కొట్టారు. 'మానవ మనుగడకు ఎక్కడైనా, ఎవరైనా మానవ హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉన్నది. బలమైన సుసంపన్నమైన దేశ నిర్మాణానికి పౌరహక్కులు పత్రికా స్వేచ్ఛ కీలకం' అని మోడీతో తాను జరిపిన భేటీలో మాట్లాడినట్టు బైడెన్ తెలిపారు.

మరి ఈ విషయం పత్రికల్లో, మీడియాలో ఎక్కడా పొక్కలేదు. అందుకే 'మేం పత్రికా సమావేశం పెట్టం. మిమ్మల్ని పెట్టనీయం' అన్న చందంగా మోడీ ప్రభుత్వం తయారైందని కాంగ్రెస్ విమర్శించింది. ఇదీ 'మోడీ మార్క్ ప్రజాస్వామ్యం' అని ఎద్దేవా చేసింది.

మణిపూర్‌లో మానవ హక్కులు మంటగలుస్తున్న విషయం ప్రపంచం ఎల్లెడలా వ్యక్తం అవుతూనే ఉన్నది. అయినా పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగినట్టుగా బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ వ్యవహరిస్తున్నది. ఈ క్రమంలో మతోన్మాద శక్తులు మత విద్వేష యత్నాలను నిస్సిగ్గుగా బలపరుస్తూనే ఉన్నాయి. మత సామరస్యానికి, మానవ హక్కుల సాధనకు పాటుపడిన మహాత్మా గాంధీని నఖశిఖ పర్యంతం ద్వేషించే వీరు...ఓట్ల కోసం తిరిగి అదే గాంధీ అడుగు జాడల్లోనే తాము నడుస్తున్నట్టు నటించడం... నయవంచన కాక మరేమిటి?బిజెపి, సంఘ్ పరివార్ ప్రజా ప్రతినిధులు సైతం గాంధీ హత్యను సమర్థిస్తూ, హంతక గాడ్సేను పూజిస్తూ ఉత్సవాలు చేసుకొనే వీరి పట్ల ప్రధాని మోడీ మౌనంగా ఉండటం తెలిసిందే. ఆయనా ఆ తానులో ముక్కే కదా. అంతా కపటంతోటే నెట్టుకు రావాలని చూస్తున్నారు. అందుకే 'చేసేది చెప్పరు. చెప్పింది చేయరు'. గాంధీ సిద్ధాంతానికి ఇది పూర్తి విరుద్ధం. అయినా జి-20 దేశాల సమావేశాలకు గాంధీనే మోడీకి బ్రాడ్ అంబాసిడర్ కావడం ప్రజలకు విడ్డూరంగానీ, మత విద్వేష శక్తులకు కాదు కదా!

# ఉదయనిధీ - అన్నార్తుల ప్రతినిధీ

దేశంలో ....
అనేకమంది ఆడవారు
అదృశ్యమౌతున్నారు...
ఏమైపోతున్నారో అడగడం చేతకాదు.
ఒకవేళ ఎవరైనా అడిగితే
అడిగినోడినోటికి అసభ్యంగా
వాతలు పెడతారు.
దాడిచేస్తారు. దౌర్భాగ్యులు.

అణగారిన వర్గాలమీద
హత్యాచారాలు ప్రతిరోజూ జరుగుతుంటే
నోరు తెరవలేరు.
ఒకవేళ ఎవరైనా తెరిస్తే,
నోరు నొక్కేస్తారు.

నెలల తరబడి మణిపూర్ లో మంటలు
చెలరేగుతుంటే, మహిళాలోకం మానం
ప్రాణం నడిబజారులో బలియౌతుంటే
ప్రశ్నించే ధైర్యం లేదు. సరికదా,
ప్రశ్నించే పార్టీలనైనా ప్రోత్సహించని
పోరంబోకులు.
నిజాన్ని బైటపెట్టిన, నిజాయితీ నైజమున్న
అధికారులు,
నినదించిన న్యాయమూర్తులు
జైల్లలో బందీలైతే జరంతైనా
సోంచాయించని సోంబేరులు,
ఊహాజనితమైన విశ్వాసం కోసం,
నిర్దిష్టమైన నిర్వచనంలేని నమ్మికకోసం,
ఉపన్యాసాలతో ఊదరగొట్టే ఉల్లూకాలు,
ధర్మానికీ సనాతనానికీ అర్థంకూడా తెలీని
అర్భకులు,
నాటి పెరియార్ అంబేడ్కర్ లకు
నేటి వారసుడుగా, అభ్యుదయ భావాలు
కలిగిన అభినవ నాయకుడొక్కడు
ఒక్కగానొక్కడు,
అసమానతలను ప్రబోధించే అమానవీయ
అమానుష ధర్మాలను శాస్త్రాలను
నిర్మూలించాలి. అని ఒక్కమాటనగానే....
పంచెలు తడిచిపోతున్నాయి.
విశ్వనేతకు ఉచ్చలు పడుతున్నాయి.
కుర్రాడిమీదికి కురువృద్ధులనుసిగొలిపడం
సిగ్గుచేటు.
కేంద్రమంత్రులు ముఖ్యమంత్రులూ మాజీ
జడ్జీలు సివిలుసర్వెంట్లు
కట్టగట్టుకుని ముప్పేట దాడిచెయ్యడం
చెప్పకనే చెబుతోంది ఉన్మాదుల గుండెల్లో
ఉదయనిధి రేపిన
ఉప్పెనల ఉధృతం.
వెనుకాడకు తపోనిధీ!
దక్షిణాది దళపతీ!!
జయహో మా ఉదయనిధీ!
అన్నార్తుల ప్రతినిధీ!!



తాతపూడి రవీంద్రనాథ్ టాగోర్

# దేశ సమైక్యత, సమగ్రతను కాపాడేదే జాతీయ భాష




మన జాతీయ భాష హిందీ. మన దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ కాబట్టి హిందీని జాతీయ భాషగా గుర్తించారు. హిందీ భాషాభివృద్ధికి మహాత్మాగాంధీ ఎంతో శక్తి వంచన లేకుండా కృషి చేశారు. దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఏర్పడింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా అమృతోత్సవాలు ఘనంగా జరుపుకున్నా ఇంకా కొన్ని రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడులో జాతీయ భాష పట్ల విముఖత చూపుతున్నారు.మన దేశంలో త్రి భాష సూత్రాన్ని అనుసరిస్తున్నారు. మొదటి భాష వారి వారి మాతృభాష, ద్వితీయ భాషగా హిందీని, తృతీయ భాషగా ఇంగ్లీష్‌ను చెప్పుకుంటున్నారు. కానీ ఆంగ్ల భాష వ్యామోహం వలన మాతృభాషను, ద్వితీయ భాషను నిర్లక్ష్యం చేస్తున్నారు. హిందీ భాష అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలి. త్రి భాష సూత్రాన్ని కచ్చితంగా అమలు చేసినప్పుడు జాతీయ భాషగా హిందీకి మంచి గుర్తింపు లభిస్తుంది. రైల్వే అధికారులు రైల్వే సంబంధిత కార్యాలయాలలో, పోస్టాఫీస్‌లలో ప్రతిరోజూ ఒక హిందీ పదాన్ని 'ఈ రోజు మంచి మాట' కింద పరిచయం చేస్తున్నారు. సెప్టెంబర్ 14న జాతీయ భాష హిందీ దినోత్సవ సందర్భంగా విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో హిందీ దివాస్‌ను పాటించాలి. జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడటానికి హిందీ భాషాభివృద్ధికి మరింత కృషి జరగాలి.

## మట్టి గణపతి విగ్రహాలు ప్రతి గడపకు పంపిణీ



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 14 (ప్రజాపాలన న్యూస్): పాకాల మార్కెట్ యార్డ్ నందు చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తుడా చైర్మన్ శ్రీ చెవిరెడ్డి మోహిత్ గారి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు ప్రతి గడపకు పంపిణీ చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తుడా చైర్మెన్ ఆదేశించడం జరిగింది. మట్టి గణపతి విగ్రహాల వల్ల పొల్యూషన్ లేకుండా ఉంటుందని తెలియజేశారు. అందులో భాగంగా గురువారం పాకాల ఎంపీపీ లోకనాథం పాకాల డివిజన్ అధ్యక్షులు నంగా కపిలేశ్వర్ రెడ్డి, దామలచెరువు డివిజన్ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, మోగరాల డివిజన్ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి ఎక్స్ యువత అధ్యక్షులు మురళి పంటపల్లి సచివాలయం కన్వీనర్ జయచంద్ర రెడ్డి తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## చంద్రబాబు విడుదల కోరుతూ జలదీక్ష




నరసాపురం, సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడుపై వైసీపీ ప్రభుత్వం కక్షగట్టి అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ నరసాపురం నియోజకవర్గ అగ్నికుల క్షత్రియ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వలంధర రేవు వద్ద వశిష్ట గోదావరి నదిలో జలదీక్ష కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. నారా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమమని, ఆయనను తక్షణమే భేషరతుగా విడుదల చేయాలని నినాదాలు చేస్తూ గోదావరి నదిలో జలదీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, పొన్నాల నాగబాబు, వైదాని నాగేశ్వరరావు, బర్రె మురళి, తిరుమాని హేమంత్, మల్లాడి మూర్తి, నాగిడి రాంబాబు, నాట్ర నరేష్, కొప్పాడ నరేష్, తాడి భువన తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేతకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు



చిత్తూరు, సెప్టెంబర్ 14 (ప్రజాపాలన న్యూస్): తప్పుడు కేసులు ఎదుర్కొంటూ, రాజమండ్రి సెంట్రల్ జైల్లో ప్రభుత్వం యొక్క అక్రమ నిర్బంధంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గారిని రాజమండ్రి సెంట్రల్ జైల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిసి సంపూర్ణ సంఘీభావం తెలియజేయడం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఒక బాధ్యత కలిగిన నాయకుడిగా చంద్రబాబు నాయుడు గారి పైన తెలుగుదేశం పార్టీ పైన అమితమైనటువంటి గౌరవంతో పవన్ కళ్యాణ్ గారు రాజమండ్రి సెంట్రల్ జైలుకు వచ్చి.... ప్రభుత్వం వారు ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు సృష్టించిన గాని రాజమండ్రి సెంట్రల్ జైలుకు వచ్చి పవన్ కళ్యాణ్ నారా చంద్రబాబు నాయుడు గారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక నైతిక సైర్యాన్ని ఇవ్వడం జరిగింది. చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులైన నారా భువనేశ్వరి గారిని బ్రాహ్మణి గారినీ కూడా కలిసి సంపూర్ణ సంఘీభావం తెలియజేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో చంద్రబాబు నాయుడు గారిని యొక్క సహకారంతో ఎన్నో పదవులు పొందినటువంటి కొడాలి నాని, వల్లభనేని వంశీ, రోజా లాంటి విశ్వాస ఘాతుకులు ఉన్నప్పటి, ఎంతో ప్రయోజనాలు పొందినప్పటికీ చంద్రబాబునాయుడు అరెస్ట అయితే స్వీట్లు మిఠాయిలు పంచుకున్నటువంటి విశ్వాస ఘాతుకులు ఉన్నటువంటి రోజుల్లో.... పవన్ కళ్యాణ్ గారు ఇచ్చినటువంటి నైతిక మద్దతు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇదే విధమైనటువంటి మైత్రి బంధం కొనసాగాలని... తెలుగుదేశం పార్టీ జనసేన ఆధ్వర్యంలో ఇతర మిత్ర పక్షాలతో కలిసి ఈ రావణ రాజ్యాన్ని, ఈ రౌడీ రాజ్యాన్ని కూల్చడం ఖాయం అని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ యొక్క కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తెలుగుదేశం పార్టీ రైతు విభాగం నాయకుడు జైపాల్ ,మైనార్టీ సెల్ పార్లమెంట్ సెక్రటరీ షబ్బీర్ భాష ,మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకుడు కందస్వామి లు, పాల్గొన్నారు.

## ఆదినారాయణ కాలనీలో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ



కారంపూడి... సెప్టెంబర్14.. .ప్రజాపాలన.. ప్రతినిధి...:పట్టణంలోని వినుకొండ రోడ్ లోని ఆదినారాయణ కాలనీలో నూతనంగా మంజూరు అయిన వైయస్సార్ పింఛన్ కానుకను లబ్ధిదారులకు అందజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో కిల్లా కాశీ విశ్వనాథం ఎస్టీ సెల్ నాయకులు పొన్నలూరి సుభాని వాలంటీర్లు దుర్గారావు నంబూరి దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..: బద్వేల్ అర్బన్ సీఐ పి యుగంధర్...



మట్టి గణపతిని ప్రతి ఒక్కరం ప్రతిష్టించి పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ ని వాడకుండా అందరం పర్యావరణాన్ని కపడుకుందామని బద్వేల్ అర్బన్ సిఐ పి యుగంధర్ గారు తెలిపారు. DYFI కడప జిల్లా కమిటీ అధ్వర్యంలో ముద్రించిన మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం పోస్టర్ ను గురువారం స్థానిక బద్వేల్ అర్బన్ స్టేషన్ నందు అర్బన్ సిఐ యుగంధర్ గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ అర్బన్ సిఐ పి యుగంధర్ గారు మాట్లాడుతూ..... ప్రస్తుతం పర్యావరణం అనేక రకాల రీతిలో కాలుష్యం అవుతూ రోజు రోజుకు జీవావరణానికి ప్రమాదకరస్థాయిలో ఏర్పడిందని దీనిని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు. అందులో భాగంగా రేపు జరగబోయే వినాయక చవితి అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ముఖ్యంగా పర్యావరణానికి హానికరమైనటువంటి ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ లాంటి వాటిని దూరంగా ఉంచి పర్యావరణానికి మంచిదైనటువంటి మట్టి గణపతి విగ్రహాలను ప్రతి ఒక్కరు ప్రతిష్టించి పర్యావరణం కాలుష్యం కాకుండా చూసుకోవడానికి అందరూ భాగస్వాములు కావాలని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న %ణ్ఖీ×% యువజన సంఘం నాయకత్వానికి అభినందనలు అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... యువత సంఘం %ణ్ఖీ×% పోరాటాలు మాత్రమే కాదని ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుంది అన్నారు.ప్రస్తుతం పర్యావరణం కాలుష్యం తీవ్ర స్థాయిలో వుంది అన్నారు.దేశంలో మెట్రో లాంటి నగరాలు పర్యావరణ కాలుష్యము ప్రమాద స్థాయిలో వుందని గణాంకాలు చెబుతున్నాయి అన్నారు.ఇటువంటి సందర్భంలో అందరూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత వుంది అన్నారు.అందుకే %ణ్ఖీ×% యువజన సంఘం మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కపడుడాం అన్న నినాదంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందరం మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాన్ని వాడవద్దు అన్నారు.కార్యక్రమంలో. డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, పట్టణ నాయకులు సురేంద్ర, ఇమ్మానియేలు, యువరాజు, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నేతల దీక్షకు సిపిఐ సంఘీభావం



భీమవరం, సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను గురువారం తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి ప్రారంభించారు. నిరాహార దీక్షా శిబిరాన్ని తెదేపా భీమవరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, పెనుమత్స వెంకట్, పలువురు సిపిఐ నాయకులు సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ ఎటువంటి అవినీతి మచ్చలేని చంద్రబాబుకు మచ్చ అంటించి జైలు పాలు చేయడం అవివేకమని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ అవినీతి మచ్చలేని చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం జైలులో ఉంచాలని కుట్ర పన్నారని చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అఖిలపక్ష రాజకీయ పార్టీలతో త్వరలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సిపిఐ నాయకులు చల్లబోయిన రంగారావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ అసలు స్కామ్ కాదని సరైన ఆధారాలు కోర్టుకి చూపించకుండా రిమాండ్ విధించడం వెనుక పెద్దల హస్తం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏపీ మహిళా సమైక్య సభ్యురాలు సికిలే పుష్పకుమారి, జిల్లా కార్యదర్శి నాగిడి శాంతమూర్తి, సిపిఐ నాయకులు మల్లుల శ్రీనివాసరావు, తిరుమాని కామేశ్వరరావు, తెదేపా నాయకులు మెరగాని నారాయణమ్మ, ఎస్.డి నసీమాబేగం ఎండి షబీనా, బి పద్మ, గంధం రాధ, వెంద్ర శ్రీనివాస్, మామిడిశెట్టి ప్రసాద్, చల్లబోయిన సుబ్బారావు, మైలాభత్తుల ఐజాక్ బాబు, కోళ్ల నాగబాబు, గంటా త్రిమూర్తులు, యరకరాజు గోపాలకృష్ణంరాజు, వీరవల్లి శ్రీనివాస్, రేపు వెంకన్న, బొడ్డు మోహన్, కోళ్ల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ సెప్టెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి చంద్ర బాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా పట్టణంలోని రైతు పేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిరసన కార్యక్రమాన్ని చే పట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూచం ద్ర బాబుని వెంటనే విడుదల చేయాలని బాబుకి తో డు గా రాష్ట్ర ప్రజానీకం అంతా ఉందన్నారుకక్షసాధింపు కోసం అక్రమ కేసులు బానాయించి రాజ్యాంగ విరు ద్ధం గా వ్యవహరించి ముఖ్యమంత్రి గా 14 సంవత్స రాల సుదీర్ఘ అనుభవం కలిగిన నారా చంద్రబాబు నా యుడుని అరెస్టు చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీ యాల లో బ్లాక్ డే అన్నారు40 ఏళ్ళు జాతీయ రాజకీయల్లో చక్రం తిప్పిన చంద్రబాబుని పైశాచిక ఆనందం కోసం జగన్ అరెస్ట్లి చేయించారన్నారు చంద్రబాబు నాయు డుని ఎన్ని ఇబ్బందులు పెట్టి పైశాచిక ఆనందం పొం దిన తాత్కాలికమేఅన్నారునీ కేసులకు నాయకులు, కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదన్నారు ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నా రు

## 63 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల సెప్టెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి మండలంలోని పరిటాల గ్రామంలో మండల పరిషత్ రూ .23 లక్షలతో మరియు గ్రామ పరిధిలోని 2 సచివా లయాలకు కలిపి గడపగడపకు -మన ప్రభుత్వం నిధులు రూ.40 లక్షలు వెరసి మొత్తం కలిపి రూ.63 ల క్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం శంకుస్థాపన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి సమర్ధవంతమైన నాయ కు డు వైయస్ జగన్ మోహన్ రెడ్డని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యమి స్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసేలా ముం దు కు నడుస్తుందన్నారు. సీఎం వైఎస్ జగన్ నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. నేడు చేపట్టిన అభివృద్ధి పనుల్లో మండల పరిషత్ నిధులు రూ.23 లక్షల నిధులతో పరిటాల - గనిఆత్కురు గ్రామాలకు డ్రైనేజీల నిర్మాణ పనులకు, గడపగడపకు -మన ప్రభుత్వం నిధులు రూ.40 ల క్షలతో పరిటాల గ్రామంలో పలు కల్వర్టుల నిర్మాణ ప నులు చేపట్టామన్నారు. పరిటాల గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, పరిటాలను అభివృద్ధిలో మో డల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు

## హిందీ దివస్ వేడుకలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 14:భీమిలి డైట్ లో గురువారం హిందీ దివస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందీ మాధుర్యాన్ని ఇతర రాష్ట్రాలు సందర్శించినప్పుడుగల హిందీ అవసరాన్ని ఆయన తెలియఉన్నాయని అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూహిందీని దేవనగిరి లిపిలో రాస్తామని, ఇందులో చాలా మాండలికాలు కనిపిస్తాయని, వీటిలో బ్రజ్, ఖరీ, బోలీ, బుందేలీ, అవధి, బాఘేలి వంటి మాండలికాలు ఉన్నాయని, మన దేశంలో అత్యధికంగా హిందీ మాట్లాడే రాష్ట్రాలు ఉన్నాయన్నారు. ప్రపంచ భాషల్లో అత్యధికంగా మాట్లాడే భాషలను పరిశీలిస్తే హిందీ నాల్గవ స్థానంలో నిలిచిందని, హిందీకి ముందు మొదటి స్థానంలో ఇంగ్లీష్ ఉండగా, రెండవ స్థానంలో స్పానిష్.. మూడవ స్థానంలో మాండరిన్ భాషలు ఉన్నాయన్నారు.ఛాత్రోపాధ్యాయులు శాస్త్రోపాధ్యాయులు తమ హిందీ ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం మహాలక్ష్మి, సి ఏ సోమయాజులు, జె. మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాష దినోత్సవం

తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 14 (ప్రజాపాలన న్యూస్):



గురువారం హిందీ దివస్(హిందీ భాష దినోత్సవాన్ని) ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మోగరాల నందు ఘనంగా నిర్వహించారు.హిందీ ఉపాధ్యాయులు యం. జైచంద్ర భాషా నైపుణ్యాలను పిల్లల చే కథ, గేయ, వచన రూపాలను వల్లే వేయించి, వినిపించారు. గణితోపాధ్యాయులు భాషా ప్రాముఖ్యతను, దేశ నలుమూలల ఆవశ్య కథను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బాలాజీ,బాలరాజు, గణపతి, ప్రభోదినీ, రామూర్థీ, భాష పాల్గొన్నారు.

## బాలుడిని రక్షించిన పోలీసులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 14: భీమునిపట్నం(న్యూస్ విజన్) మనస్థాపానికి గురై భీమిలి బీచ్ లో ఆత్మహత్య కు పాల్పడదామనీ వచ్చిన అబ్బాయి ని సాగర్ తీరంలో గస్తీ తిరుగుతున్న బీచ్ మొబైల్ ఎఆర్ ఎస్.ఐ జి.ఈశ్వరరావు, డ్రైవర్ శేషు కాపాడారు. భీమిలి సి.ఐ రమేష్ ఇచ్చిన వివరాల ప్రకారం విజయనగరం,ప్రదీప్ నగర్ లో నివాసం ఉంటున్న ఆర్.వి భరద్వాజ్ తన కుమారుడు కొత్తలంక వెంకట శివ సాయి రోహిత్ (13) ని మందలించారు. అయితే రోహిత్ ఇంటి నుండి ఉదయం పారిపోయి అందరినీ లిఫ్ట్ అడుగుతూ భీమిలి బీచ్ వద్దకు చనిపోదామనీ వచ్చాడు. అయితే అనుమానస్పదంగా తిరుగుతూ ఉండడం వలన ఎఆర్ ఎస్ ఐ జి. ఈశ్వర్ రావు, డ్రైవర్ శేషు అబ్బాయిని గుర్తించి పూర్తి వివరాలు కనుక్కుని పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళ్లి సి.ఐ ఆధ్వర్యంలో రెస్క్యూ చేసి అబ్బాయి తండ్రికి ఫోన్ చేసి భీమిలి పోలీస్ స్టేషన్ పిలిపించి , తండ్రికి వాళ్ళ అబ్బాయికి భీమునిపట్నం పోలీస్ స్టేషన్ సిఐ సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి అబ్బాయిని వాళ్ల పేరెంట్స్ కి అప్పగించారు.

## స్మశాన వాటిక స్థలం కోసం వినతి



చౌడేపల్లి సెప్టెంబర్ 13 ప్రజా పాలన : స్మశాన వాటిక స్థలం కోసం ఆల్ ఇండియా దళిత ఫోరం ( ఏఐడీ ఆర్ఎఫ్) ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందించారు. పట్టణంలోని బత్తలాపురం రోడ్డులో నివసించు వారందరూ స్మశాన వాటిక లేకపోవడంతో చౌడేపల్లి చెరువులో దహన క్రియలు నిర్వహిస్తున్నామని వర్షం కురిస్తే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 201 జీవో ప్రకారం స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఏ ఐ డి ఆర్ ఎఫ్ ఉపాధ్యక్షుడు రెడ్డి ప్రసాద్, పెద్ద రెడ్డి, అప్ప శ్రీనివాసులు, శివాజీ, సురేష్, గంగులప్ప, బోయకొండప్ప, చంద్ర తదితరులు తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

# విద్యాసామాగ్రి పంపిణీ



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. ఏర్పేడు మండలం రాజులపాలెం గ్రామంలో యువ నేస్తం అసోసియేషన్ ఆఫీసులో గురువారం దేవి ప్రియాంక అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి రేపు తన బర్తడే సందర్భంగా బర్తడే కానుకగా రాజుల పాలెం లోని పేద విద్యార్థులు40 మందికి విద్యాసామగ్రిని పూర్తిస్థాయిలో అందించారు. ఈ సందర్భంగా యువ నేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ మాట్లాడుతూ దేవి ప్రియాంకకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా దాతలు అందరూ ముందుకు వచ్చి యువ నేస్తం అసోసియేషన్కు వారి వారి యొక్క దానములను మరియు సహాయ, సహకారాన్ని ఎల్లవేళలా మా అసోసియేషన్ కు అందించాలని కోరుకుంటూ యువ నేస్తం అసోసియేషన్ ఎల్లప్పుడు పేదలందరికీ సహాయపడుతుందని తెలియజేశారు.

## చంద్రబాబు అరెస్టుపై నిరసన సంఘీభావం తెలియ జేసిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



చందర్లపాడు సెప్టెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి చంద్రబాబు అరెస్ట్ నిరసన నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు అదే క్రమంలో మండల పరిధిలోని కోనాయపాలెం గ్రామం లో కూడా తెదేపా శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని కొ నసాగించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తం గిరాల సౌమ్య పాల్గొని ఆ నిరసనకు సంఘీభావం ప్రక టించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణు లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ మెంబెర్స్ కు కనీసం గౌరవ వేతనం కల్పించాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి. ):పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి కి జిల్లా యస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబెర్ కోట సుబ్బు మాదిగ మెమోరండం ఇవ్వటం జరిగింది .గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్పందన హాల్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి విచ్చేసిన పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి కి డిస్ట్రిక్ట్ విజిలెన్స్%డ% మోనటరింగ్ మెంబెర్స్ మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్బంగా సుబ్బు మాదిగ మాట్లాడుతూపల్నాడు జిల్లా లో యస్సి ఎస్టీ ల సమస్య ల పరిష్కారానికి మరియు యస్సి ఎస్టీ ల కేసులు మీద అవగాహనా సదస్సులు పెట్టడం మా వర్గాల జీవన విధానాలు గురించి ఎన్నో రకాలుగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా తిరుగుతున్న క్రమం లో మా విజిలెన్స్ మెంబెర్స్ కు కనీసం గౌరవ వేతనం కల్పించాలి అని పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి ని కోరడమైనది యస్సి ఎస్టీ ల సమస్య ల పరిష్కారం దిశగా మీరు ఉత్సాహం గా పని చెయ్యాలి అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తో మాట్లాడి మీ సమస్య కు పరిష్కారం చూపుతానని ఇంచార్జ్ మంత్రి మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టేపు మరియాదాసు ,మల్లెల అశోక్ , పౌలేష్,బొల్లా సుధా ,యాసరపు బాబు పలువురు పాల్గొన్నారు .

## చంద్రబాబు కోసం మేము సైతం..: డాక్టర్ చదలవాడ అరవిందబాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి.) నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో రెండవ రోజు తెలుగు మహిళలతో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న తెలుగు మహిళలు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ 5కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం తపించే చంద్రబాబు కోసం మేము సైతం అండగా ఉంటాము అని తెలియజేశారు ఎటువంటి ఆధారాలు లేని కేసు పెట్టి నారా చంద్రబాబునాయుడు ని అక్రమ అరెస్టు చేసి ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు మీ అరాచక పాలన ఇంకా కేవలం 6 నెలలు మాత్రమే గుర్తుంచుకోవాలి అన్నారు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రిలే నిరాహార దీక్షలో నిరసన తెలియజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో దిక్సూచిగా నిలుస్తున్న హాస్పటల్ డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి.): డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నరసరావుపేట నందు కార్డియాలజీ మరియు గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాల సంయుక్త కృషితో 77 ఏళ్ల సీతారావమ్మ అను పేషెంట్ కు పేషెంట్ కు పల్నాడు ప్రాంతంలో మొట్టమొదటిసారిగా గుండెకు సంబంధించినటువంటి పర్మనెంట్ పేస్ మేకర్ అమర్చడం జరిగింది. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోక రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ కోట శరబి గిరీష్ మాట్లాడుతూ నరసరావు పేటకు చెందిన సీతారామమ్మ 77 ఏళ్ల బామ్మ తీవ్రమైన కడుపు నొప్పి మరియు చాతి నొప్పితో పది రోజుల క్రితం మన అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నరస రావుపేటలో అడ్మిట్ అవ్వడం జరి గింది. వారికి చేతి స్కాను మరియు గుండె పరీక్షలు నిర్వహించగా వారి గుండె నిమిషానికి 30 నుంచి 36 మధ్యలోనే కొట్టుకోవడం గమనించి వారికి వివరాల అడగగా వారు ఆమెకు రెండు సంవత్సరాలు క్రితం గుంటూరులోని పలు ఆసుపత్రిలో గుండెకు సంబంధించినటువంటి సమస్యకి ట్రీట్మెంట్ తీసుకుంటున్నట్లుగా వివరించారు. వారికి సిటీ స్కాన్ లో పసరుసంచిలో రాళ్ల మరియు చీము ఉన్నట్టుగా గుర్తించడం జరిగింది. ఆమెకు ఉన్నటువంటి గుండె సమస్య దృష్టిలో ఉంచుకొని గుండె తక్కువగా ఆడటం వలన వారికి ఉన్నటువంటి రిస్కులన్నీ వారి బంధువులకు వివరించడం జరిగింది. వారికి ఆపరేషన్ చేయవలసినటువంటి అవసరాన్ని దానితో కూడుకున్నటువంటి ప్రాణాపాయాన్ని వారికి వివరించిన తరువాత ట్రీట్మెంట్ ప్లాన్ చేయటం జరిగింది. హార్ట్ రేట్ తక్కువగా ఉన్నందున వారికి టెంపరరీ పేస్ మేకర్ అమర్చి డాక్టర్ లోకి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు ఆధ్వర్యంలో లాప్రోస్కోపిక్ కోల్సిస్టెక్టమి అనగా లేప్రోస్కోపీ సహాయంతో పసరసంచిని తొలగించడం జరిగింది. ఈ పేషంటు పేస్ మేకర్ మీద ఉన్నందున హార్మోనిక్స్ కాల్పుల్ అనే ప్రత్యేకమైనటువంటి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మూడు రోజుల తర్వాత ఇన్ఫెక్షన్ పూర్తిగా కంట్రోల్ అయి పేషెంట్ పూర్తిగా రికవరీ అయిన తర్వాత పేషెంట్ ని ఇంటికి పంపించే దానికి ఉన్నటువంటి రిస్కులు వారికి వివరించి పర్మనెంట్ పేస్ మేకర్ అమర్చాల్సినటువంటి ఆవశ్యకతని వారి కుటుంబ సభ్యులకు వివరించడం జరిగింది. డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజీ విభాగం నిర్వహిస్తున్నటువంటి ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కోటా శబరి గిరీష్ ఆధ్వర్యంలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఈ యొక్క పేషెంట్ కు ఎంతో సున్నితమైనటువంటి మరియు రిస్క్ తో కూడుకున్నటువంటి ఈ యొక్క పర్మనెంట్ పేస్ మేకర్ ఇంప్లాంటేషన్ ఆపరేషన్ను మూడు గంటలు శ్రమించి 100 పర్సెంట్ సక్సెస్ రేట్ తో పూర్తి చేయడం జరిగింది. మన హాస్పిటల్ లో ఉన్నటువంటి కార్డియాలజీ గ్యాస్ట్రో ఎంటరాలజీ మరియు క్రిటికల్ కేర్ వైద్య బృందాలు సంయుక్తంగా ఈ యొక్క పేషెంట్ ప్రాణాన్ని కాపాడటం జరిగింది. ఇలా అన్ని రకాల క్లిష్టమైనటువంటి వ్యాధులతో బాధపడే వారికి చక్కని పరిష్కారం చూపుతూ మన పల్నాడు జిల్లాలో దిక్సూచిగా నిలుస్తూ పల్నాటి ప్రాంత ప్రజల మన్ననలు అందుకుంటూ ముందుకు పోతున్నటువంటి డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందానికి ఇవే మా నీరాజనాలు. పల్నాడు మరియు పరిసర పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంత వాసులందరూ కూడా ఈ యొక్క చక్కని వైద్య నిపుణుల సలహాలు సూచనలతో తమ వైద్య సమస్యలను దూరం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ యాజమాన్యం కోరుకుంటుందని తెలిపారు.

## కొండలు ఎక్కుతూ.. గుట్టలు దాటుతూ..!

### నేనున్నానని భరోసా కల్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



తిరుపతి జిల్లా, రామచంద్రాపురం మండలం, సెప్టెంబర్ 14 (ప్రజాపాలన న్యూస్): కొండలు.. గుట్టలు.. కాదేదీ నివాసానికి అనర్హం.. అంటూ తరతరాలుగా అడవిలో బ్రతుకుతున్న వారి వద్దకు నేనున్నానని వెళ్లాడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి.. కొండలు ఎక్కుతూ.. గుట్టలు దాటుకుంటూ గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను అందజేసి అక్కడి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేస్తానని భరోసా ఇచ్చారు. ఎంతో కాలంగా అడవుల మధ్య ఇళ్ల నిర్మాణం చేసుకుని పొలాలు దున్ని పంటలు పండించుకునే అక్కడి వారికి అధికారులు ఎవ్వరో కూడా తెలియదు.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులు అందరినీ ఒకేసారి అక్కడకు తీసుకు వెళ్లి పరిచయం చేస్తూ అక్కడి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు.”

రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీలోని ముసలాయన ఇండ్లు, రెడ్డి వారి ఇండ్లు, గోకులాపురం, ఎస్టీ కాలనీ, భువనేశ్వరి పురం, చెరువుకాడ ఇండ్లు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అడవుల మధ్య నివాసాలు ఏర్పరచుకున్న వారిని ఎత్తుకుని మరీ వాళ్ల గుమ్మం ముందుకు చేరడంతో అక్కడి వారి ముఖంలో ఆనందం నిండుకుంది. గడప గడపలో కర్పూర హారతి పట్టి పూలు చల్లిన మహిళలు చెవిరెడ్డి బిడ్డ అంటే మా ఇంటి బిడ్డగా ఆదరిస్తామని సాదరంగా లోనికి ఆహ్వానం పలికారు. అడవుల మధ్య బ్రతికినా జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు తమ ఇంటి వద్దకే చేరుతున్నాయన్నారు.

గోకులాపురంలో మిన్నంటిన సంబరాలు..

అనుప్పల్లి పంచాయతీ గోకులాపురంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి రాగానే పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి పువ్వులపై నడిపించి స్వాగతం పలికారు. ప్రతి ఇంటి ముందు గుమ్మడి కాయ, టెంకాయలతో దిష్టి తీసి తమ అభిమానాన్ని చాటారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమకు చేసిన సాయంకు ఏమిచ్చినా తక్కువే అవుతుందని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపిస్తామని ఆనందంతో మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## చంద్రబాబు క్షేమం కోరుతూ ప్రత్యేక పూజలు



నరసాపురం, సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులలో ఇరికించి అరెస్టు చేయడానికి నిరసిస్తూ చంద్రబాబుపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ఆయన జైలు నుంచి క్షేమంగా విడుదల కావాలని కోరుతూ రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యులు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న చిట్టి తల్లి అమ్మవారి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధితోపాటు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా లక్షల మంది యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేశారని అటువంటి కార్యక్రమంలో లేని అవినీతిని అంటగట్టి వైసిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం దుర్మార్గచర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తమ అధినేత చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా అక్రమ కేసుల నుండి బయటపడి క్షేమంగా జైలు నుంచి తిరిగివస్తారని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోరా చిన్నాయమ్మ బండి నాగవెంకట స్వర్ణలత, రంగినీడి భరణి, కంచర్ల పుష్ప, తోట భారతి, సుంకర రాజకుమారి, తోట అరుణ, మల్లంపల్లి పద్మావతి, సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్





నందిగామ సెప్టెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి నియో జకవర్గ వ్యాప్తంగా పార్టీ సచివాలయ కన్వీనర్లతోపట్ట ణంలోని శ్రీకరం ఫంక్షన్ హాల్ లో స్థానిక ఎమ్మెల్యే జ గన్ మోహన్ రావు ఎమ్మెల్సీ మోడీతో అరుణ్ కు మా ర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కు మార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయంసాధించబో తుందన్నా రు. సర్వేలన్నీ మరోసారి జగనన్న సీఎం గా అధికారం చేపడతారని సూచిస్తున్నాయన్నారుఓటర్ లిస్టులలో డబుల్ ఎంట్రీ, డూప్లికేట్, బోగస్, ఇన్వాలి డ్ ఓట్లను ప్రత్యేకంగా గుర్తించాలి.టిడిపి పార్టీ నియో జకవ ర్గంలో నమోదు చేయించిన దొంగ ఓట్లపై త్వర లోనే ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేయబోతు న్నాం. ఎమ్మెల్యే మాట్లాడుతూజగనన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీశ్రేణులకుభీమాసౌకర్యంకల్పిస్తున్నారు.సచివాలయ కన్వీనర్లకు గృహసారథులకు ప్రత్యేక భీమా క ల్పిస్తు న్నారన్నారు జగనన్న పరిపాలన దేశానికి ఆద ర్శం సా మాన్యులకు, పేదలకు ఉన్నత విద్యా, మెరుగై న వై ద్యం చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయ స్ జ గన్ మోహన్ రెడ్డిదన్నారుఎన్నికల సంగ్రామానికి వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాల న్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం ప్రభుత్వవిప్, సా మినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో 14వ సచివాలయం 30 వ వార్డులో జరిగిన గ డపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయం సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను సంద ర్శించారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడు తూ గర్భిణులు,బాలింతలు,చిన్నారుల ఆరోగ్యం కో సం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన వైఎస్సార్ సంపూర్ణపోషణపథకంసత్ఫలితాలనిస్తోందన్నారు. పేదరికంతో గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవ డంతో రక్తహీనతకు గురవుతున్నారు అని వారికి పు ట్టిన బిడ్డలు ఆరోగ్య సమస్యలతో సతమత మవు తున్నారు.దీనిని గుర్తించిన ప్రభుత్వం తల్లీబిడ్డల ఆ రోగ్యం కోసం అదనపు పౌష్టికాహారం అందించాలని నిర్ణయించి వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ప్ర వేశపెట్టారని తెలిపారు.ప్రభుత్వం అందజేస్తున్న వై యస్సార్ సంపూర్ణ పోషణ కిట్ లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ముమ్మాటికి మళ్ళీ కాబోయే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే: వైసిపి చీరాల ఇన్చార్జి వెంకటేష్



వేటపాలెం, సెప్టెంబర్ 14, ప్రజాపాలన : ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసి, పలు సంక్షేమ పథకాల ద్వారా, అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను పొందిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ముమ్మాటికి మళ్ళీ కాబోయే ముఖ్యమంత్రి అని, వైయస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చారు. వేటపాలెం మండల కార్యాలయం వద్ద, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, వై యస్సార్ సిపి ఇంచార్జి కరణం వెంకటేష్ ముఖ్య అతిధిగా పాల్గొని, అధికారులు, నాయకులతో కలిసి, 306మందికి నూతనంగా మంజూరైన వై.యస్.ఆర్.పెన్షన్స్ ను, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి వెంకటేష్ మాట్లాడుతూ, 2024 ఎన్నికలలో వైసిపి 175 కి 175 స్థానాల్లో, అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని, మిగిలిన పార్టీలన్నీ మూటా,ముల్లె సర్దుకుని పోవాల్సిందేనన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, ఆర్ బి కె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, తహసీల్దార్ అశోక్ వర్ధన్, ఎంపీడీఓ.రూతమ్మ, బట్టా లీలానందప్రసాద్, పృధ్వి చంద్రమోహన్, కట్టా గంగ య్య, ఆవుల అశోక్, బొడ్డు సుబ్బారావు, జంగిలి రాముడు, పులి హరికృష్ణ, బుర్ల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముద్రగడ ఉసురు నీకు తగలదా చంద్రబాబు సారూ?: గొల్లపల్లి కాశీవిశ్వనాథ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాపుజాతి రిజర్వేషన్ల కోసం పోరాటం చేసిన కాపు ఉద్యమ నేత ముద్రగడ కుటుంబాన్ని చీకటి గదిలో వేసి నోటికి పలకలేని బూతులతో తిట్టించిన సంగతి మరిచిపోయారా అని ముద్రగడ బంధువు,ఏఏబి చైర్మన్ గొల్లపల్లి కాశీవిశ్వనాధ్ చంద్రబాబుపై ఫైరయ్యారు.నేడు చంద్రబాబు కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడి రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తుందని అనడానికి సిగ్గు లేదా అని ఆయన దుయ్యబట్టారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,ఏ ఏ బి చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాధ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం కాపు జాతి కోసం ఉద్యమం చేపడుతున్న సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీసులతో విచక్షణా రహితంగా ముద్రగడతో పాటు తమని,కాపు నాయకులని లాఠీలతో కొట్టించి,నోటికి వచ్చినట్టు తిట్టించి ఏ వారెంటు లేకుండా ఒక చీకటి గదిలో రోజులు తరబడి బంధించి ఉంచారని,ఇప్పుడు చంద్రబాబు స్కిల్ డెవలెప్మెంట్ స్కాములో కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడి జైలుపాలైతే చంద్రబాబు కుటుంబ సభ్యులు అన్యాయంగా అరెస్ట్ చేసారని ధర్నాలు,నిరసనలు చేయిస్తున్నారని మండిపడ్డారు.చంద్రబాబు చేసిన స్కాముల చిట్టా ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని,ముద్రగడ పద్మనాభం కుటుంబం ఉసురు నీకు తగిలిందని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు అలమండ చలమయ్య,అడపా పార్థసారధి,చిక్కాల లక్ష్మణరావు,పసల నాగేశ్వరరావు,బుద్ధ ఈశ్వరరావు,సఖిరెడ్డి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం అని జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు, ఈరోజు జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం సెకండ్ ఫేజ్ ద్వారా 343 లబ్ధిదారులకు వివిధ సామాజిక పింఛన్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ కుల,మత,ప్రాంత,పార్టీ రహితంగా జగనన్న ప్రతి ఒక్క అర్హుడికి పారదర్శకంగా, అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, లబ్ధిదారులు ఈ విషయం గుర్తించి పేదలకు మేలు చేస్తున్న జగనన్నను భవిష్యత్ లో కూడా మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, జగ్గంపేట ఎంపీడీఓ వసంత కుమార్ , వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనేతలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.


## చర్చికి స్థలం మంజూరు చేయాలి



రేణిగుంట ప్రజాపాలన న్యూస్.: రేణిగుంట మండలం ఎలమండ్యం గ్రామంలో చర్చి పాస్టర్ నాగరాజు మరియు చర్చికి వచ్చే క్రిస్టియన్ లందరు చర్చికి స్థలం మంజూరు చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని గత కొంతకాలం ముందుగా అడగడం జరిగింది, అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చర్చికి స్థలాన్ని వెంటనే కేటాయించడం జరిగింది. ఆ తర్వాత చర్చి నిర్మాణం జరిగింది. గురువారం రోజున నూతనంగా నిర్మించిన చర్చిని ఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డి ప్రారంభించింది. ఈ సందర్భంగా పవిత్ర రెడ్డి మాట్లాడుతూ క్రిస్టియన్ భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు ఎల్లవేళలా ఈ చర్చిలో ప్రార్థన నిర్విరామంగా ప్రార్థన చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుజాత, గంగయ్య, సర్పంచ్ నగేష్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, జాన్ బాబు ,గుణ, కృష్ణమూర్తి, శశికిరణ్, సుందర మూర్తి, ఇంబా, పాస్టర్లు, నిర్వాహకులు మొదలవారందరు పాల్గొన్నారు.

# ఇద్దరు యువనేతల సంకల్పం...

## సర్వాంగ సుందరంగా తిరుపతి!



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతి రూపు రేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. ఇద్దరు యువ ప్రజాప్రతినిధుల సంకల్పం తిరుపతిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. పది రోజుల క్రితం ఉన్న తిరుపతి...నేడు రూపు మార్చుకుంటోంది. దీనికి ప్రధాన కారణం యువ ప్రజాప్రతినిధులైన తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్.తిరుపతి నలు వైపులా అభివృద్ధి కావడానికి అభినయ్ మాస్టర్ ప్లాన్ వేశారు. ఇందులో భాగంగా పుట్టుకొచ్చినవే 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు. వీటిలో కొన్ని రోడ్లు పూర్తి అయ్యాయి. మరికొన్ని రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. పూర్తయిన రోడ్లలో తిరుపతి బస్టాండ్ సమీపంలోని సామవాయి మార్గం, అలాగే పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం నుంచి ఎమ్మార్పల్లెను కలుపుతూ నిర్మితమైన పంగులూరి సీతమ్మమార్గం, అలాగే గొల్లవానిగుంటలో పరమాచార్య చంద్రశేఖరేంద్రస్వామి సరస్వతి మార్గం, తొండమాన్ చక్రవర్తి మార్గం, ఉపాధ్యాయ నగర్ - శ్రీనగర్ తదితర ప్రాంతాలకు అనుసంధానంగా తిరుమల నంబి తదితర మార్గాలు పేర్లకు తగ్గట్టే చూడ ముచ్చటగా విశాలంగా ఉన్నాయి. అభినయ్‌తో పాటు తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి తనవంతుగా నగరాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. తాజాగా గురుమూర్తి శ్రమ ఫలితంగా తిరుపతి-రేణిగుంట మార్గంలోని హీరో హోండా షోరూమ్ ఎదురుగా రైల్వే క్రాసింగ్ అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వేశాఖ ఆమోదం తెలిపింది. రైల్వే గ్రౌండ్ అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర రైల్వేశాఖ రూ. 12.23 కోట్లు మంజూరు చేయడం విశేషం. తిరుపతి నగరం రైల్వే బ్రిడ్జి రెండు వైపులా శరవేగంగా అభివృద్ధి జరుగుతోంది. అయితే రైల్వే గేటు ప్రజానీకానికి అడ్డంకిగా మారింది. తిరుపతి రైల్వే మార్గం నిత్యం రైళ్ల రాకపోకలతో రద్దీగా వుంటోంది. దీంతో అటు, ఇటు ప్రయాణం సాగించాలంటే రైల్వే గేటు వల్ల గత కొన్నేళ్లుగా పడుతున్న ఇబ్బందులను డాక్టర్ గురుమూర్తి రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లారు. చివరికి ఆయన ప్రయత్నాలు సత్ఫలితాల్ని ఇచ్చింది. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి విజ్ఞప్తి మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనను కేంద్ర రైల్వేశాఖ దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. అయితే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి వుంటుందని రైల్వేశాఖ ఎంపీకి వివరించింది. కానీ ఎంపీ పలు దఫాలు జరిపిన చర్చలతో అండర్ బ్రిడ్జి నిర్మాణ బాధ్యతల్ని పూర్తిగా రైల్వేశాఖే తీసుకుని, అందుకు అవసరమైన రూ. 12.23 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేయడంతో నగరవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి నగరాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తున్న ఈ ఇద్దరి నేతల వయసు 40 ఏళ్లలోపే కావడం విశేషం. రానున్న కాలంలో ఈ యువ జంట మరింత అద్భుతంగా తిరుపతిని తీర్చిదిద్దుతుందనే ఆశాభావాన్ని నగర వాసులు వ్యక్తం చేస్తున్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టండి: పి. అమరనాథ్ (పరివర్తన సంస్థ )



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : పరివర్తన సేవా సంస్థ మరియు మన సంస్కృతి కళా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్ నందు తిరుపతికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ శ్రీ కేశాలి అప్పారావు మరియు సభ్యులను కలిసి తిరుపతి మరియు చిత్తూరు జిల్లాలో "బాలల అక్రమ రవాణా మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలని " వినతి పత్రం సమర్పించడం జరిగిందని పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు పి అమర్నాథ్ తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీపీసీఆర్ చైర్మన్ గారితో మాట్లాడుతూ టీటీడీ నరకదారిలో బాలలకు రక్షణ చర్యలు చేపట్టి తిరుపతి మరియు చిత్తూరు ప్రాంతాలలో వివిధ రకాలుగా వీధి బాలలు చిన్న చిన్న వృత్తులలో ఉంటూ ప్రధానమైన సర్కుల్స్, బస్టాండు, రైల్వే స్టేషన్, టీటీడీ సత్రాలు నందు వలస కార్మికుల పిల్లలు బిచ్చటన చేసుకుంటూ బడికి వెళ్లాల్సిన వయసులో బతుకు భారాన్ని మోసుకుంటూ తమ జీవనాన్ని కొనసాగించుకుంటూ చిన్నతనములోనే బాలల హక్కులను కోల్పోతున్నారు, అలాగే ఇలాంటి బాలలు ఎక్కువగా అక్రమ రవాణాకు మరియు బాల్య వివాహాలు, ఇతర హింసలకు గురి అవుతున్నారు అని తెలియపరిచారు. వీటినన్నిటిని రూపుమాపడానికి పాఠశాల స్థాయిలో గాని హాస్టల్ స్థాయిలో గాని జిల్లాస్థాయి సి డబ్ల్యూ సి కమిటీల ద్వారా విస్తృతమైన అవగాహన సదస్సులు నిర్వహించి బాలలను మరియు కుటుంబ సభ్యులను చైతన్యవంతులు చేయడానికి వివిధ రకాలైన నాటికలు, పాటల ద్వారా, ఆటల ద్వారా సాంస్కృతిక పరమైన పద్ధతులలో మరింత చైతన్యవంతులు చేయాలని మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి కే రెడ్డప్ప, సంయుక్త కార్యదర్శి ఎన్. దొరస్వామి తెలిపారు. తిరిగి చైర్మన్ స్పందిస్తూ బాలల హక్కుల పరిరక్షణ ప్రభుత్వం ద్వారా అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్సీ పిసిఆర్ కమిటీ సభ్యులు జి .సీతారాం,టీ.ఆదిలక్ష్మి,బి.పద్మావతి, మన సంస్కృతి కళా సంస్ సంయుక్త కార్యదర్శి ఎన్. దొరస్వామి, పరివర్తన సేవా సంస్థ సభ్యులు పి. మహేష్ , చిత్తూరు జిల్లా డిసిపిఓ, సోషల్ వర్కర్ మరియు చిత్తూరు జిల్లా సిడబ్ల్యూసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదోని డివిజన్ లో ప్రైవేట్ కిడ్డీస్ స్కూల్‌లో ఫీజుల పై విచారణ జరపాలి




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి :ఆదోని డివిజన్ లో ప్రైవేట్ కిడ్డీస్ స్కూల్ లో ఫీజుల పై విచారణ జరపాలని,వినతి పత్రాలు ప్రభుత్వ అధికారులకు ఇచ్చినా కూడా పట్టించుకోకుండా సీటుకు మాత్రమే పరిమితం కావడం సిగ్గుచేటు.....ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి యస్ యఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్ డివిజన్ అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ.....లి ఆదోని డివిజన్ లో ప్రైవేట్ కిడ్డీస్ స్కూల్ లో ఫీజులపై విద్యార్థులు తల్లితండ్రుల సమక్షంలో విచారణ జరపాలి. ఏ క్లాస్ కి ఎంత ఫీజు అని తల్లితండ్రులకు తెలియజేసి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజునే కట్టే విధంగా చూడాలి విద్య అదికారులు గతంలో ఫీజ్ లు పై ఉన్నత అధికారులకు వినతి పత్రాలు ఇస్తే ఏమాత్రం పట్టించుకోకుండా ప్రవేట్ స్కూలుకు వత్తాసు పలుకుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతు విద్య హక్కు చట్టాన్ని తుంగాలో తోకుతున్న విద్య అధికారులు ఇప్పటికైనా ప్రైవేట్ కిడ్డిస్ స్కూల్లో జరుగుతున్న ఫీజుల పై విచారణ జరపాలని అలాగే స్కూల్ ఫీజు బుక్స్ ఫీజు యూనిఫామ్ ఫీజు ఇలా రకరకాల పేర్లతో స్కూల్లో ఫీజులు వసూలు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని డి యస్ యఫ్ విద్యార్థి సంఘంగా అడుగుతున్నాము ఇదే విధంగా కొనసాగితే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాము ఇప్పటికైన విద్య అదికారులు స్పందించి ఫీజులు పై విద్యార్థులు తల్లితండ్రులు సంక్షేమంలో విచారణా చేసి ఏ క్లాస్ కి ఎంత ఫీజ్ కట్టాలి అనీ విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయాలి. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు వినోద్ సూరి మధు అరవింద్ విష్ణుతేజ్ తదితరులు పాల్గొనడం జరిగింది...

## నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి:అర్హతే ప్రామాణికంగా కుల,మత,పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికి దక్కుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తోట రవి అధ్యక్షతన జరిగిన వైయస్సార్ ఫించను కానుకలో భాగంగా మండలంలో నూతనంగా మంజూరైన 419 పెన్షన్లను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ద్వారా నచ్చినవారికి పెన్షన్లు ఇచ్చేవారని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అర్హతే ప్రామాణికంగా ఎటువంటి లంచాలకి తావు లేకుండా వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి నేరుగా ఇంటికి అందచేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపురెడ్డి బాబు,జడ్పీటీసీ తోట గాంధీ,తోట విష్ణుమూర్తి,ఎంపీడీవో బి.రాజేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు దోమాల గంగాధర్,వైస్ ఎంపీపీ బొడ్డెటి గణపతి,వైస్సార్సీపీ నాయకులు సూతి శ్రీను,పట్టు చంటిబాబు,సరిసే సంతోష్,గరగ గోవింద్,బొజ్జపు శ్రీనివాస్,బండారు ప్రసాద్,రాపేటి ప్రసాద్,నంది బాలకృష్ణ,ఆళ్ల బాబులు,ఆడారి గంగబాబు,పీలా సుబ్రహ్మణ్యం,అడబాల శ్రీను,అడబాల కొండబాబు,అరీసా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు సహకరించండి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :ఏర్పేడు గ్రామపంచాయతీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాల్సిందిగా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య కోరారు ఏర్పేడులో శ్రీనివాసనగర్ నందు మురుగునీరు సక్రమంగా పోవడం లేదని గ్రామస్తులు అభ్యర్థన మేరకు శివయ్య గ్రామంలో పర్యటించి మురికి నీరు వెళ్లేందుకు కల్వర్టును తొలగించారు. అనంతరం మురికి నీటి వ్యవస్థ సక్రమంగా ఉండేందుకు తొలగించిన కల్వర్టు స్థానంలో మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నగర్ గ్రామస్తులు శివయ్యకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో వైసిపి మండల కార్యదర్శి పవన్ కుమార్, గృహ సారథి శంముగ సుందరం వార్డ్ సభ్యులు మానస మరో గృహ సారథి పూజారి రమేష్ తదితరులు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య వెంట ఉన్నారు.

## అర్హత ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధిమం డలపరిధిలో చిల్లకల్లు ఎండిఓ కార్యాలయం నందు మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్ర భుత్వవిప్,జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమం డల సభ్యులు సామినేని ఉదయభానుపాల్గొని లబ్ధి దారులకు పెన్షన్లు అందజేశారుఈ సందర్భంగా ఉద యభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి గారి సంక్షేమ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం జరుగుతుందన్నారు.వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే ఒకటవ తేదీ తెల్లవారుజా మునే అవ్వ తాతలకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంద న్నారు.గతంలో పెన్షన్లు మంజూరు అవ్వాలి అంటే ఎ వరో ఒకరు మరణిస్తేనే పెన్షన్లు అందేవి అని జన్మభూ మి కమిటీల ద్వారా ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు వారి సొంత వారికి మాత్రమే పెన్షన్లు అందించుకునే వారిని తెలిపారు.నేడు మన జగనన్న సంక్షేమ పాల నలో అందరికీ అందుకోవడం జరుగుతుందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా 1847 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని దానిలో భాగంగా చిలకల్లు మండల వ్యా ప్తంగా 346 పెన్షన్లు అవడం జరిగిందన్నారు.ఈ కా ర్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు బజారు సాయి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కాసరగడ్డసీత మ్మ ,మహిళా సమైక్య అధ్యక్షురాలు ధారావతు శ్యామ ల,వివిధ గ్రామాల సర్పంచులు,సొసైటీ అధ్యక్షులు, ఎండిఓ రమేష్ బాబు, వివిధ గ్రామాల ముఖ్య నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ బామ్మర్ది మ్యాడ్ సింగిల్ యాంథమ్..!




టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ బామ్మర్ది నార్నే నితిన్ హీరోగా సత్తా చాటాలని ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఆయన హీరోగా తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్ట్రైనర్ మ్యాడ్. కాలేజ్ డేస్ నేపథ్యంలో సాగే సినిమా ఇది. ఇందులో నార్నే నితిన్ తో పాటు మరో ఇద్దరు హీరోలు కూడా ఉన్నారు. సంగీత్ శోభన్, రామ్ నితిన్ లు మరో ఇద్దరు హీరోలుగా చేస్తున్నారు. కాగా, ఇటీవల ఈ మూవీ టీజర్ విడుదల చేయగా, విపరీతంగా ఆకట్టుకుంది. కాగా, తాజాగా, ఈ మూవీ నుంచి ఓ సాంగ్ విడుదల చేశారు. సింగిల్ కుర్రాళ్లకు కనెక్ట్ అయ్యేలా సింగిల్ యాంథమ్ విడుదల చేశారు. 'ప్రౌడ్ సే బోలో ఐ యామ్ సింగిల్' అంటూ ఈ పాట సాగింది. ఈ పాట జీవితంలో మింగిల్ కాకుండా, సింగిల్ గా సంతోషంగా, గర్వంగా ఎలా ఉండవచ్చో ప్రధాన పాత్రలకు వివరిస్తున్నట్టుగా సాగింది. పాట వింటుంటూనే ఊపచ్చి డ్యాన్స్ వేసేలా ఉండటం విశేషం. ఈ సినిమాకు హారిక సూర్యదేవర నిర్మాతగా వ్యవహరించనున్నారు. ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ కుమార్తె ఈ హారిక సూర్యదేవర. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సహకారంతో, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌కు చెందిన సాయి సౌజన్య కూడా ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కాగా, ఈ మూవీలో జాతిరత్నాలు ఫేమ్ డైరెక్టర్ అనుదీప్ కూడా నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ మూవీలో హీరోయిన్లను కూడా చాలా కొత్తవారిని తీసుకున్నారు. గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక, గోపిక అనే ముగ్గురు అమ్మాయిలు హీరోయిన్లుగా పరిచయం అవుతున్నారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. షామ్ దత్ సైనుద్దీన్, దినేష్ కృష్ణన్ బి సినిమాటోగ్రఫీ, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఎడిటర్ నవీన్ నూలి ఈ సినిమాకి ఎడిటింగ్ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఈ సినిమా మొత్తం కాలేజీ బ్యాగ్రౌండ్ లో జరుగుతుంది. సినిమా షూటింగ్ కూడా మొత్తం నిజంగా కాలేజీలోనే చేశారట.

# నాని "హాయ్ నాన్న" ఫస్ట్ సింగిల్ కి డేట్ ఫిక్స్!




నాని మోస్ట్ అవైటెడ్ మూవీ హాయ్ నాన్న మూవీ చిత్రానికి సంబందించిన మ్యూజిక్ ప్రమోషన్స్ షురూ అయ్యాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ఫస్ట్ సింగిల్ కి అప్డేట్ ఇచ్చారు. సెప్టెంబర్ 16, 2023 న ఫస్ట్ సింగిల్ రిలీజ్ కానుంది. సమయమా అంటూ సాగే ఈ పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషం అబ్దుల్ వహాబ్ కంపోజ్ చేశారు. తెలుగు తో పాటుగా, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఈ పాట అదే రోజున రిలీజ్ కానుంది. మృణాల్ ఠాకూర్, కియారా ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మోహన్ చెరుకూరి, విజేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ చిత్రం ను డిసెంబర్ 21, 2023 న వరల్డ్ వైడ్ గా భారతీయ ప్రధాన బాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# థ్యాంక్స్ వద్దు గ్రేట్ సాంగ్స్ కావాలి..



అల్లు అర్జున్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమా సూపర్ హిట్ అయిన నేపథ్యం లో చిత్ర యూనిట్ సభ్యుల కు అల్లు అర్జున్ సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేశాడు. సినిమా కోసం వర్క్ చేసిన నటీ నటులు మరియు సాంకేతిక నిపుణులు ప్రతి ఒక్కరు కూడా అద్భుతంగా చేశారంటూ బన్నీ పేర్కొన్నాడు. షారుఖ్ ఖాన్ నటన పై ఇంకా విజయ్ సేతుపతి మరియు దీపికా పదుకొనే, నయనతార ఇలా అందరికీ కూడా తన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. అనిరుధ్ గురించి స్పందిస్తూ నీవు ఇచ్చిన మ్యూజిక్ ను ప్రేక్షకులు లూప్ లో పెట్టుకుని వింటున్నారు అంటూ కామెంట్ చేశాడు. చెమటలు పట్టేలా అల్లు అర్జున్ ట్వీట్ కు సమాధానంగా సంగీత దర్శకుడు థాంక్యూ మై బ్రో అంటూ రీ ట్వీట్ చేయడం జరిగింది. అనిరుధ్ థాంక్యూ ట్వీట్ కి అల్లు అర్జున్ మరో ట్వీట్ చేశాడు. అదే ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ ట్వీట్ లో ఏముందంటే.. నాకు సింపుల్ థాంక్యూ ఒక్కటి సరిపోదు, నాకు నీ నుండి గ్రేట్ సాంగ్స్ కూడా కావాలి అన్నట్లుగా ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్ తో అల్లు అర్జున్ కి అనిరుధ్ తో వర్క్ చేయాలనే కోరిక ఉందని తేలిపోయింది. ప్రస్తుతం పుష్ప 2 సినిమాను చేస్తున్న అల్లు అర్జున్ ఆ తర్వాత చేయబోతున్న సినిమాకు గాను అనిరుధ్ ను తన సినిమా సంగీత దర్శకుడిగా కోరుకుంటాడేమో చూడాలి. ప్రస్తుతం చేస్తున్న పుష్ప 2 సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్న విషయం తెల్సిందే. ఈ మధ్య కాలంలో అనిరుధ్ సంగీత సారథ్యం లో వచ్చిన ప్రతి మ్యూజిక్ ఆల్బం కూడా మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. సినిమాలు కూడా కమర్షియల్ గా భారీ విజయాలను సొంతం చేసుకుంటున్నాయి. కనుక అనిరుధ్ తో ముందు ముందు టాలీవుడ్ స్టార్ హీరోలు చాలా మంది వర్క్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఆ స్టార్ హీరోల్లో అల్లు అర్జున్ కూడా ఉండే అవకాశాలు ఉన్నాయి. అది ఎప్పుడు అనేది కాలమే నిర్ణయించాలి.

# అక్కడ విజయ్ కెరీర్లో రెండో బిగ్గెస్ట్ గ్రాసర్ గా "ఖుషి"




రౌడీ హీరో విజయ్ దేవరకొండ హీరోగా సమంతా హీరోయిన్ గా హిట్ దర్శకుడు శివ నిర్వాణ కాంబినేషన్ లో తెరకెక్కించిన లేటెస్ట్ అవైటెడ్ సినిమానే "ఖుషి". మరి ఇంట్రెస్టింగ్ ప్రమోషన్స్ నడుమ రిలీజ్ అయ్యిన ఈ చిత్రం సమంత మరియు విజయ్ ల కెరీర్ లో భారీ ఓపెనింగ్స్ ని అందుకొని అదరగొట్టగా మెయిన్ గా యూఎస్ లో మార్కెట్ లో అయితే ఈ సినిమా సెన్సేషనల్ రన్ ని అందుకుంది. ఇక లేటెస్ట్ గా అయితే ఈ చిత్రం విజయ్ కెరీర్ లోనే రెండో పెద్ద గ్రాసింగ్ సినిమాగా అయితే యూఎస్ లో నిలిచింది. ఈ సినిమా ఇపుడు 1.8 మిలియన్ డాలర్స్ మార్క్ ని క్రాస్ చేయడంతో ఈ సినిమా ఈ ఫీట్ ని అందుకుంది. మొత్తానికి అయితే విజయ్ మాత్రం మంచి కం బ్యాక్ ఇవ్వడంతో అయితే ఫ్యాన్స్ కూడా మరింత ఆనందంగా ఉన్నారు. ఇక ఈ చిత్రానికి హీషం అబ్దుల్ వహాద్ సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

# "ఉస్తాద్ భగత్ సింగ్" పై ఇంట్రెస్టింగ్ బజ్.!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న సాలిడ్ కాప్ డ్రామా "ఉస్తాద్ భగత్ సింగ్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుండగా మేకర్స్ ఈ సినిమా షూట్ నుంచి పలు ఆసక్తిగా వర్కింగ్ స్టిల్స్ కూడా రిలీజ్ చేస్తూ మరింత బజ్ ని అయితే తీసుకొస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాపై ఓ ఇంట్రెస్టింగ్ బజ్ ఇపుడు వినిపిస్తుంది. సినిమా నుంచి మేకర్స్ ఇకపై రెగ్యులర్ గా ఏదొక అప్డేట్ గాని లేకపోతే సినిమా నుంచి వర్కింగ్ స్టిల్స్ లాంటివి వాటిని రిలీజ్ చేస్తారట. దీనితో సినిమాపై హైప్ ని అలా లైవ్ లోనే ఉంచాలని చూస్తున్నారని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు.

# ఫ్యామిలీ మెంబర్ ని కోల్పోయాం: శ్రీను వైట్ల



సెలబ్రిటీస్ లో చాలామంది యానిమల్ లవర్స్ ఉన్నారని తెలిసిందే. దాదాపు సెలబ్రిటీస్ అందరు పెట్ డాగ్స్ ని పెంచుకుంటారు. అయితే వాటితో పాటుగా కొన్ని పశువులను కూడా పెంచుకుంటారు. ముఖ్యంగా ఫాం హౌస్ లో ఆవులు, గేదెలు లాంటివి కూడా పెంచుకుంటుంటారు. ఫ్రీ టైం లో తమ దగ్గర ఉన్న పశువులకు, జంతువుల మీద తమ ప్రేమను చూపిస్తుంటారు. కొన్నాళ్లుగా కలిసి ఉండటం వల్ల అవి కూడా ఫ్యామిలీ లో భాగం అవుతుంటాయి. అయితే అలాంటి వాటిని కోల్పోతే ఆ బాధ వర్ణించడం కష్టం. ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల తన ఫాం హౌస్ లో ఉండే ఆవుని కోల్పోయారని తెలుస్తుంది. తన కూతురు ఆవుకి ముద్దుగా లక్ష్మి అని పేరు కూడా పెట్టారట. 13 ఏళ్లుగా తమ కుటుంబం లో ఒకటిగా లక్ష్మి ఉంది. లక్ష్మి వెళ్లిపోవడం చాలా బాధగా ఉందంటూ ట్విట్టర్ లో షేర్ చేసుకున్నారు శ్రీను వైట్ల. తన వ్యవసాయ క్షేత్రం లో మొదటి ఆవు లక్ష్మి.. అది వెళ్లిపోవడం ఎంతో బాధగా ఉందని అన్నారు శ్రీను వైట్ల. ఎంత పెద్ద సెలబ్రిటీస్ అయినా వారికి ఎమోషన్స్, ఫీలింగ్స్ ఉంటాయి. ముఖ్యంగా యానిమల్ లవర్స్ కు ఇంకా సెన్సిటివ్ గా ఉంటారు. తన ట్విట్టర్ ఖాతాలో శ్రీను వైట్ల షేర్ చేసిన ఈ విషయానికి ఆయన ఫ్యాన్స్ నుంచి కూడా మంచి స్పందన వస్తుంది. జంతు ప్రేమికులు వాటిని సొంత ఫ్యామిలీ మెంబర్ గా చూసుకుంటారు. వాటి జీవితం అర్ధాంతరంగా ముగిసిపోతే హృదయం బరువెక్కుతుంది. ఈమధ్యనే మహేష్ బాబు తన పెట్ డాగ్ ని కూడా కోల్పోయారు. దాని గురించి బాధపడుతూ మహేష్ కూడా ఆమధ్య సోషల్ మీడియాలో కామెంట్ పెట్టారు. లేటెస్ట్ గా శ్రీను వైట్ల కూడా తన ఫాం హౌస్ లో ఉన్న ఆవు లక్ష్మి మిస్ అయినందుకు బాధాతప్త హృదయంతో సోషల్ మీడియాలో విషయాన్ని పంచుకున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.